# రిపోర్టర్లు కావలెను

ప్రజా TV
PRAJA TELEVISION
The People's Favour

అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన

ప్రజా టెలివిజన్

యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622

మా యూట్యూబ్ చానల్‌ను
సపోర్ట్ చేయండి
8309979541

ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్



Bhavani Publication Trust
https://prajatheerpudaily.com
APTEL/2001/5268

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

సంపుటి : 24 | సంచిక : 347 | హైదరాబాద్ | శుక్రవారం 29 నవంబర్ 2024 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR


### విద్యార్థుల భోజనం విషయంలో

# నిర్లక్ష్యాన్ని సహించం

## బాధ్యులను ఉద్యోగం నుంచి తొలగిస్తాం

**సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టీకరణ**

**వసతిగృహాలపై వదంతులు ప్రచారం చేసే వారిపై**

**కఠిన చర్యలకు ఆదేశం**

**(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)**

ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ గురుకులాలు, వసతిగృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడంలో ఉదాసీనంగా వ్యవహరించే అధికారులపై కఠిన చర్యలు తప్పవని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు రుజువైతే ఉద్యోగాల నుంచి తొలగించేందుకూ వెనుకాడబోమని స్పష్టం చేశారు. విద్యార్థులను కన్నబిడ్డల్లా చూసుకోవాలని, వారికి పరిశుభ్రమైన వాతావరణంలో పౌష్టికాహారం అందించాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. విద్యార్థుల ఆహారం విషయంలో చోటు చేసుకుంటున్న ఘటనలపై ఇప్పటికే పలుమార్లు జిల్లా అధికారులకు ఆదేశాలు ఇచ్చినా పొరపాట్లు చోటుచేసుకోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్లు తరచూ పాఠశాలలు, వసతిగృహాలు, గురుకుల పాఠశాలల్ని తనిఖీచేసి, ఆ నివేదికల్ని ప్రభుత్వానికి అందజేయాలని ఆదేశించారు. "విద్యార్థులకు మంచి విద్య అందించాలన్న ఉద్దేశంతో వేల సంఖ్యలో ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టాం. పిల్లలకు పౌష్టికాహారం అందించేందుకు డైట్ ఛార్జీలు పెంచాం. విద్యార్థుల విషయంలో సానుకూల నిర్ణయాలు తీసుకుంటున్నా... కొందరు ప్రభుత్వాన్ని అప్రతిష్ఠపాల్జేసేందుకు ప్రయత్నిస్తున్నారు. అలాంటివారిపై కఠినంగా వ్యవహరించడంతో పాటు బాధ్యులను చట్టప్రకారం కఠినంగా శిక్షిస్తాం.



వసతిగృహాల్లో ఆహారం విషయంలో కొందరు వదంతులు సృష్టిస్తూ, తప్పుడు వార్తలను ప్రచారం చేస్తున్నారు. తల్లిదండ్రులను భయాందోళనలకు గురిచేస్తున్నారు. వారిపైనా కఠిన చర్యలు తీసుకోవాలి" అని సీఎం ఆదేశించారు.

**ఆహార భద్రత కమిటీలు..**

విద్యాలయం, వసతిగృహం, అంగన్‌వాడీ స్థాయిలో కలుషిత ఆహార ఘటనలు నిరోధించేందుకు... ప్రభుత్వం తాజాగా ఆహార భద్రత కమిటీలను నియమించింది. కలుషిత ఆహారం, నాణ్యతలోపం ఘటనలు నమోదైనప్పుడు క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి ప్రభుత్వానికి నివేదించేందుకు సంబంధిత విభాగాల పరిధిలో రాష్ట్రస్థాయి కమిటీలను ఏర్పాటు చేసింది. ఈ మేరకు

- మిగతా 2వ పేజీలో

## నిర్లక్ష్యం చేస్తే ఉద్యోగాలు పోతాయ్..

**స్కూళ్లలో ఫుడ్‌పాయిజన్‌పై సీఎం సీరియస్**

**కలెక్టర్లకు కీలక ఆదేశాలు**

**(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)**

తెలంగాణలోని స్కూళ్లలో రోజుకో చోట వెలుగు చూస్తున్న ఫుడ్ పాయిజన్ ఘటనలపై సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ ఘటనలపై సీరియస్

- మిగతా 2వ పేజీలో



## తెలంగాణపై

# మోదీ ఫోకస్

**ఎంపీలు.. ఎమ్మెల్యేలతో భేటీ**

**రాజకీయాల్లో ప్రధాని పిలుపుపై చర్చ**

**కలిసి పని చేయాలన్నారన్న నేతలు**

**(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)**

'తెలంగాణ బీజేపీకి చెందిన శాసనసభ్యులు, ఎంపీలతో చాలా మంచి సమావేశం జరిగింది. రాష్ట్రంలో మా పార్టీ ఉనికి వేగంగా పెరుగుతోంది. తెలంగాణ ప్రజలు ఇప్పటికే కాంగ్రెస్‌తో విసిగిపోయారు. బీఆర్ఎస్ దుష్టపాలన గురించి పూర్తిగా భయంకరమైన జ్ఞాపకాలను కలిగి ఉన్నారు. ఎంతో ఆశతో బీజేపీ వైపు చూస్తున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా బీజేపీ గట్టి స్వరం వినిపిస్తూనే ఉంటుంది. మా కార్యకర్తలు మా అభివృద్ధి ఎజెండాను వివరిస్తూనే ఉంటారు' ఇది ఎక్స్ వేదికగా ప్రధాని నరేంద్ర మోదీ పోస్ట్. ఓ వైపు పార్లమెంట్ సమావేశాలు.. మరో వైపు మహారాష్ట్ర రాజకీయాలు ఇలాంటి కీలక సమయంలో ప్రధాని నరేంద్రమోదీ బుధవారం తెలంగాణలోని బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలతో సమావేశం కావడం చర్చనీయాంశంగా మారింది. దక్షిణాది రాష్ట్రాలపై బీజేపీ నజర్ పెట్టిందనే ప్రచారం నేపథ్యంలో ఈ భేటీ కీలకంగా మారింది. ఈ సమావేశంతో చాలా రోజుల తర్వాత బీజేపీ అధిష్టానం తెలంగాణపై దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. ఉన్నట్లుండి బీజేపీ పెద్దలు తెలంగాణ నేతలను ఢిల్లీ రావాల్సిందిగా ఎందుకు ఆదేశించారని రాజకీయవర్గాల్లో తీవ్ర చర్చ జరుగుతుంది. ఇప్పట్లో తెలంగాణలో ఎలాంటి ఎన్నికలు లేవు. ఐనా అధిష్టానం బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలతో పాటు ఎమ్మెల్సీలను పిలిచి ఏం మాట్లాడిందనే అంశంపై చర్చజరుగుతోంది.

**పార్టీ బలోపేతంపై దృష్టి**

తెలంగాణలో బీజేపీకి ప్రజల నుంచి మంచి ఆదరణ ఉందని గ్రహించిన బీజేపీ పెద్దలు పార్టీనీ మరింత బలోపేతం చేసేందుకు వ్యూహాలు రచిస్తున్నట్లు తెలుస్తుంది. ఇటీవల మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించింది. పార్టీ పూర్తి స్థాయిలో దృష్టి పెడితే విజయం

- మిగతా 2వ పేజీలో

# ప్రజాపాలనలో ప్రశ్నిస్తే కేసులా ?.. : కేటీఆర్



**(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)**

బడి పిల్లలకు బాసటగా నిలిచిన బీఆర్ఎస్వీ నాయకుల అక్రమ అరెస్ట్ అప్రజాస్వామికమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ (%ఖు=%) అన్నారు. విద్యార్థి నాయకులకు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బుధవారం అరెస్టు చేసి ఇప్పటికీ తమ విద్యార్థి నాయకుల జాడ చెప్పకుండా రాత్రంతా తిప్పుతారా అని ప్రశ్నించారు. ప్రజాపాలనలో ప్రశ్నిస్తే కేసులు పెడతారా అని మండి పడ్డారు. సమస్యలపై నిలదీస్తే నిర్బంధాలా, బడిపిల్లలకు బాసటగా నిలిస్తే అరెస్ట్ చేస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పురుగుల అన్నం పెడుతున్నారని ప్రశ్నిస్తే కేసులు పెడ్తారా అని విమర్శించారు. గురుకుల సమస్యలపై, విద్యార్థుల ఆత్మహత్యలు, పిల్లల మరణాలపై గళమెత్తితే గొంతు నొక్కుతారా అని ప్రశ్నించారు. మా బీఆర్ఎస్వీ నాయకులు గురుకుల బాట పాడుతాం అంటే అడ్డుకుంటారా అంటూ ఎక్స్ వేదికగా ఫైర్ అయ్యారు. అరెస్టు చేసిన వానికి తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గురుకులాలు, జడ్పీ స్కూళ్లలో ఫుడ్ పాయిజన్ ఘటనలకు నిరసనగా మాసబ్‌ట్యాంక్‌లోని సంక్షేమ భవన్ వద్ద బీఆర్ఎస్వీ నేతలు బుధవారం మెరుపు ధర్నా చేశారు. ఈ సందర్భంగా

- మిగతా 2వ పేజీలో


## వచ్చే నెల 4న శ్రీహరికోట నుంచి పీఎస్ఎల్వీ సి.59 రాకెట్ ప్రయోగం




# హైదరాబ్యాడ్..!

- క్షీణిస్తున్న గాలి నాణ్యత
- పెరిగిన కాలుష్యం తీవ్రత
- ఢిల్లీతో పోటీపడుతున్న నగరం
- రోజుకు 300 రిచ్‌కు చేరువలో..
- పెరుగుతున్న వాహనాలే కారణమా?
- పరిశ్రమల కాలుష్యం సంగతేంటి?





**(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)**

హైదరాబాద్.. దేశంలో అత్యంత నివాసయోగ్య నగరం. విశ్వనగరం. ఇక్కడికి గాలి, వాతావరణంతో పాటు ఉపాధి అవకాశాలు, సదుపాయాలు, అద్దెలు.. భూముల ధరలు, మెట్రో పాలిటన్ కల్చర్.. ఇలా ఎన్నో ఈ నగరానికి ఆ స్థాయిని తీసుకువచ్చాయి. కానీ, ఇప్పుడిప్పుడే పరిస్థితిల్లో మార్పు వస్తున్నట్లు ఆందోళన వ్యక్తమవుతోంది. నగరంలో క్షీణిస్తున్న గాలి నాణ్యత, పెరుగుతున్న కాలుష్యంతో రానున్న రోజుల్లో దేశ రాజధాని ఢిల్లీలా ఇక్కడా పరిస్థితులు రాబోతున్నాయని పర్యావరణ ప్రేమికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

హైదరాబాద్ మహానగరంలో పెరుగుతున్న జనాభాతోపాటు.. పొల్యూషన్ హైలెవల్‌కి చేరుతోంది. నగరంలో వాతావరణం ప్రమాదకరంగా మారుతోంది. పెరుగుతున్న వాహనాలు, పరిశ్రమల నుంచి వెలువడే

- మిగతా 2వ పేజీలో

## మరో ఢిల్లీ కావొద్దనే..: పొన్నం



హైదరాబాద్ నగరంలో రోజురోజుకూ వాహన కాలుష్యం పెరుగుతుండటంతో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇందుకోసం కొత్త ఈవీ పాలసీని తీసుకువచ్చారు. హైదరాబాద్ మరో ఢిల్లీ కావొద్దనే ఉద్దేశ్యంతోనే ఈవీ పాలసీ తీసుకొచ్చామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కాలుష్యానికి నెలవుగా మారిన దేశరాజధానిలా హైదరాబాద్ కావొద్దనే కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో యుద్ధ ప్రాతిపదికన ఈవీ పాలసీని ప్రవేశ పెట్టిందన్నారు. గ్రేటర్ హైదరాబాద్‌లో కాలుష్యం క్రమంగా పెరుగుతోందన్నారు. అందుకే ప్రభుత్వం కొత్త ఈవీ పాలసీని తీసుకొచ్చిందని, బ్యాటరీ వాహనాలు కొనుగోలు చేసే వారికి ప్రత్యేక రాయితీలు కూడా ప్రకటించినట్లు పేర్కొన్నారు. ఆ రాయితీలు మరో రెండేళ్ల పాటు ఇవ్వాలనుకుంటున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో పరిమితమైన వాహనాలకు మాత్రమే రాయితీలు ఇచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాయితీల పరిమితిని ఎత్తివేసి అపరిమితం చేశామన్నారు. కొత్త ఈవీ పాలసీతో వాహనాల కొనుగోళ్లు కూడా విపరీతంగా పెరిగాయన్నారు. హైదరాబాద్‌ను కాలుష్యం బారి నుంచి రక్షించుకునే బాధ్యత వాహనదారులపై కూడా ఉందని మంత్రి స్పష్టంచేశారు.

# జగన్.. లంచం తీసుకున్నట్లు ఆధారాలు లేవు

(ప్రజాతీర్పు ప్రతినిధి, అమరావతి)

అంతర్జాతీయంగా సంచలనం సృష్టించిన ఏపీ విద్యుత్ కొనుగోలు ఒప్పందంలో లంచం వ్యవహారంపై వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. ప్రముఖ పారిశ్రామికవేత్త అదానీతో విద్యుత్ కొనుగోలులో రూ.1,700 కోట్లు అవినీతికి పాల్పడ్డారని యూఎస్ అధికారులు చేసిన ఆరోపణలపై తొలిసారి జగన్ స్పందించారు. గురువారం తాడేపల్లి నివాసం నుంచి జగన్ మీడియాతో మాట్లాడారు. వైసీపీ పాలనలో సెకీతో జరిగిన విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు, రాష్ట్రానికి కలిగిన లాభాలు, చంద్రబాబు హయాంలో 2014-19 వరకు జరిగిన కొనుగోలు వల్ల కలిగే నష్టాలను ఆయన వివరించారు. నాకు లంచం ఇవ్వబోయినట్లు ఎక్కడైనా ఆధారాలున్నాయా అని తెలిపారు. ఎఫ్‌బీఐ ఛార్జిషీట్‌లో నా పేరు ఎక్కడా లేదని స్పష్టం చేశారు. వాస్తవాలు తెలియకుండా నాపై పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో అదానీకి చాలా ప్రాజెక్టులున్నాయని వివరించారు. 2021లో కేంద్ర



ప్రభుత్వం ఆదేశాలతో సెకీతో 9వేల మెగావాట్ల సోలార్ విద్యుత్ కొనుగోలుకు చర్చలు జరిగాయని వివరించారు. యూనిట్‌కు రూ. 2.49పైసలకు సెకీతో 25 సంవత్సరాలకు ఒప్పందం జరిగిందన్నారు. అంతకుముందు రూ.5.10పైసలకు కొన్న విద్యుత్‌ను తాము రూ. 2.49పైసలకు కొనుగోలు చేశామని అన్నారు. దీంతో పాటు ఇంటర్‌స్టేట్ ట్రాన్స్‌మిషన్ ఛార్జెస్ కింద కేంద్రం ప్రత్యేక ప్రోత్సహకాలు ఇస్తామని సెకీ ఆఫర్ ఇచ్చిందని పేర్కొన్నారు. ఈ ఒప్పందం వల్ల లక్ష కోట్ల రూపాయలు ఆధాయం జరిగితే ఎవరైనా వద్దంటారా? అని ప్రశ్నించారు. రూ. లక్ష కోట్లు ఆదా చేయడం సంపద సృష్టి కాదా అని అన్నారు. సెకీ ఒప్పందం చారిత్రక నిర్ణయమని తెలిపారు. నేను సంపద సృష్టిస్తే చంద్రబాబు ఆవిరి చేశారని, చంద్రబాబు అబద్ధపు ప్రచారాలు, బురద చల్లడం ధర్మమేనా అని పేర్కొన్నారు. సెకీతో జరిగిన ఒప్పందం విషయం మంత్రివర్గ సమావేశంలో చర్చించడంతో పాటు డిస్కంలు అంగీకారం తెలిపాయని వెల్లడించారు.



## తెలంగాణపై మోదీ ఫోకస్

(మొదటి పేజీ తరువాయి)

ఖాయమని గ్రహించిన బీజేపీ హైకమాండ్ ఇక తెలంగాణపై కూడా పూర్తి స్థాయిలో దృష్టి పెట్టాలని నిర్ణయించినట్లు తెలుస్తుంది. ముఖ్యంగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక నిర్ణయాలను ఎండగట్టడంలో తెలంగాణ బీజేపీ నేతలు వెనుకపడ్డారనే భావనలో ఢిల్లీ పెద్దలు ఉన్నారు. బీజేపీ కన్నా బీఆర్ఎస్ దూకుడుగా వెళుతుందని అవకాశం ఉండి కూడా రాష్ట్ర బీజేపీ నేతలు సైలెంట్ గా ఉంటున్నారనే అసంతృప్తిలో పార్టీ పెద్దలు ఉన్నారు.దీనిని చక్కబెట్టడానికే నేతలను ఢిల్లీకి పిలిపించినట్లు ప్రచారం జరుగుతుంది. రాష్ట్ర నేతల్లో ఒక్కొక్కరిది ఒక్కో తీరు. ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు.రాష్ట్ర అధ్యక్షుడి పదవి, బీజేపీ ఎల్పీ నేత పదవి పార్టీలో పెద్ద చిచ్చు రాజేస్తున్నట్లు అంతర్గతంగా చర్చ జరుగుతుంది. పార్టీల్లో నేతల అసంతృప్తి వల్లే ఇన్ని రోజులు ఈ పదవుల భర్తీనీ పెండింగ్ పెట్టారని తెలంగాణ నేతల్లో టాక్. ప్రస్తుతం భేటీ నేపథ్యంలో ఇక ఈ పదవుల అంశానికి కూడా బీజేపీ అధిష్టానం ఫులిస్టాప్ పెట్టే అవకాశాలు లేకపోలేదని అంటున్నారు. ఇక ఈ సమావేశంలో ఎంపీలు, ఎమ్మెల్యేల యోగక్షేమాలను ప్రధాని అడిగినట్లు సమాచారం. కలిసి మెలిసి పని చేయాలని సూచించినట్లు తెలుస్తోంది. 2028లో బీజేపీ అధికారంలోకి రావాలంటే ఇప్పటి నుంచే సమన్వయంతో కష్టపడి పని చేయాలని చెప్పినట్లు సమాచారం. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాని సూచించినట్లు తెలుస్తోంది.

## ప్రజాపాలనలో ప్రశ్నిస్తే కేసులా ?.. : కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

పోలీసులు గెల్లు శ్రీనివాస్‌యాదవ్ సహా విద్యార్థి నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. గెల్లు శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థుల మరణాలు, ఆత్మహత్యలు కాంగ్రెస్ ప్రభుత్వ హత్యలేనని విమర్శించారు. కేసీఆర్ హయాంలో దేశానికే దిక్సూచిగా నిలిచిన తెలంగాణ గురుకులాలు.. కాంగ్రెస్ ఏడాది పాలనలోనే అస్తవ్యస్తంగా మారాయని ఆందోళన వ్యక్తంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరు వల్ల విద్యార్థుల తల్లిదండ్రులకు గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లపై నమ్మకం పోతున్నదని తెలిపారు. సర్కార్ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ త్వరలో రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్వీ పర్యటిస్తుందని తెలిపారు.



## నాగార్జున కేసులో మంత్రి కొండా సురేఖకు నాంపల్లి కోర్టు సమన్లు

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు నాంపల్లి కోర్టు సమన్లు జారీ చేసింది. టాలీవుడ్ హీరో నాగార్జున వేసిన పరువునష్టం కేసులో మంత్రి సురేఖకు కోర్టు సమన్లు జారీ చేసింది. ఈ కేసు విచారణను నాంపల్లి కోర్టు డిసెంబర్ 12వ తేదీకి వాయిదా వేసింది. డిసెంబర్ 12న జరిగే విచారణకు హాజరు కావాలని మంత్రి సురేఖను కోర్టు ఆదేశించింది.

**అసలు ఏం జరిగిందంటే..?**

అక్కినేని నాగార్జున ఫ్యామిలీపై తెలంగాణ మంత్రి కొండా సురేఖ అనుచిత వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. టాలీవుడ్ అగ్ర నటి సమంతతో పాటు, అక్కినేని కుటుంబంపై కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు సినీ ఇండస్ట్రీలో దూమారం రేపాయి.అయితే కొండా చేసిన వ్యాఖ్యలకు గాను హీరో అక్కినేని నాగార్జున పరువునష్టం దావా వేశారు. తన కుటుంబ పరువుకు భంగం కలిగించారని.. తమ కుంటుంబ సభ్యుల గౌరవాన్ని, ప్రతిష్ఠను దెబ్బతీసేలా ఆమె వ్యాఖ్యలు చేశారంటూ పిటిషన్ దాఖలు చేశారు. మంత్రి కొండాసురేఖపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని నాంపల్లి కోర్టును ఆశ్రయించారు.



## ఖండాంతర క్షిపణిని పరీక్షించిన భారత్ 3,500 కి.మీ లక్ష్యాన్ని ఛేదించే సత్తా

జలాంతర్గామి నుంచి ప్రయోగించే అణ్వాయుధ సామ ర్థ్యం గల ఖండాంతర క్షిపణిని భారత్ పరీక్షించింది. ఇది 3,500 కి.మీ. పరిధిలోని లక్ష్యాన్ని ఛేదించగలదు. అణ్వాయుధ సామర్థ్యం గల జలాంతర్గామి ఐఎన్ఎస్ అరిఘాత్ నుంచి దీనిని విశాఖపట్నం నుంచి ప్రయోగించి, పరీక్షించినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఈ క్షిపణి విజయవంతంగా లక్ష్యాన్ని ఛేదించిందా? లేదా? అనే విషయం త్వరలోనే తేలనుంది. ఐఎన్ఎస్ అరిఘాత్‌ను భారత నావికా దళంలో ఆగస్టులోనే ప్రవేశపెట్టారు. దీని నుంచి కె-4 క్షిపణిని పరీక్షించడం ఇదే మొదటిసారి. కె-4 క్షిపణిని అనేక సంవత్సరాలుగా సబ్ మెర్సిబుల్ పంటూన్స్ నుంచే పరీక్షిస్తున్నారు. కె-4 క్షిపణిని డీఆర్‌డీఓ అభివృద్ధి చేసింది.

# హైదరా‘బ్యాడ్’..!

(మొదటి పేజీ తరువాయి)



వ్యర్థాలతో నగరంలో రోజురోజుకు గాలిలో నాణ్యత క్షీణిస్తోంది. ఢిల్లీకి సమానంగా గాలి కాలుష్యం నమోదవడం అత్యంత ఆందోళనకరంగా మారింది. నగరంలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ నిర్ణీత పరిమాణాన్ని దాటిపోతుంది. ముఖ్యంగా కూకట్‌పల్లి, మూసాపేట్, బాలానగర్, నాంపల్లి, మెహదీపట్నం తదితర ప్రాంతాల్లో గాలి కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరింది. ఈ ప్రాంతాల్లో ఎయిర్ క్వాలిటీ ఇన్‌డెక్స్ 300 దాటింది. నగరంలో వాయు కాలుష్యం కారణంగా గత 10 ఏళ్లలో 6వేల మందికి పైగా చనిపోయారని గణాంకాలు చెబుతున్నాయి. రీసెంట్‌గా ప్రముఖ ఆరోగ్య జర్నల్ ది లాన్సెట్ ప్లానెట్ విడుదల చేసిన రిపోర్ట్ ప్రజలను ఆదోంళనకు గురిచేస్తోంది. 2023లోనే కాలుష్యంతో 1,597మంది మరణించినట్లు లాన్సెట్ లెక్కలు చెబుతున్నాయి. తెలంగాణలో రవాణా శాఖ లెక్కల ప్రకారం 2024 మే 31 నాటికి మొత్తం వాహనాలు ఒక కోటి 65 లక్షల 65 వేల 130 వాహనాలు ఉన్నట్లు రవాణాశాఖ చెబుతోంది. ఒక్క గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనే సుమారు 80 లక్షలకు పైన వాహనాలు తిరుగుతున్నట్లు అధికారుల లెక్కలు స్పష్టం చేస్తున్నాయి. వాటి నుంచి రోజుకు 1500 టన్నులకు పైగా కాలుష్యకారకాలు విడుదలవుతున్నాయని సంబంధిత అధికారులు వెల్లడించారు. నగరంలో రోజురోజుకు పెరుగుతున్న వాహనాలు ఒక కారణమైతే.. ఊరి బయట ఉండే ఫ్యాక్టరీలు ఇప్పుడు నగర నడిబొడ్డున తిష్టవేయడం మరో కారణంగా చెబుతున్నారు. దీంతో వాయి కాలుష్యం భారీగా పెరిగిపోతుందంటున్నారు. ఒక్క వాయు కాలుష్యం మాత్రమే కాదు హైదరాబాద్‌లో రోడ్లపై ట్రాఫిక్ వ్యవస్థ పూర్తిగా తారుమారైంది. గతంలో రోడ్లకి ఇరువైపులా కొంతమేర భారీ వృక్షాలు ఉండేవి. రోడ్ల విస్తీర్ణం పేరుతో వాటినీ తొలగించారు. దీంతో హైదరాబాద్ మహానగరం కాలుష్య కోరల్లో చిక్కుకుంది. హైదరాబాద్ పూర్వ వైభవాన్ని కోల్పోయే పరిస్థితి నెలకొంది. ఇదిలాగే కొనాసాగితే హైదరాబాద్ కూడా మరో ఢిల్లీ అవుతుందని నగర వాసులు భయాందోళన చెందుతున్నారు.

## విద్యార్థుల భోజనం విషయంలో నిర్లక్ష్యాన్ని సహించం

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశాలు జారీ చేశారు. ఆహార భద్రత కమిటీలో ప్రధానోపాధ్యాయుడు లేదా ప్రిన్సిపల్ లేదా వార్డెన్‌తో పాటు, అక్కడ పనిచేస్తున్న మరో ఇద్దరు సిబ్బంది సభ్యులుగా ఉంటారు. జిల్లా కలెక్టర్లు ఈ కమిటీలను ఏర్పాటు చేసి, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందేలా చర్యలు తీసుకోవాలి. అలాగే మండల, డివిజినల్, జిల్లా స్థాయి అధికారులకు ప్రతి విద్యా సంస్థకు సూపర్‌వైజర్లుగా బాధ్యతలు అప్పగించాలి.

**ఆహారభద్రత కమిటీ ప్రతినిధుల విధులు..**

రోజూ భోజనం వండేటప్పుడు అక్కడి స్టోర్‌రూమ్, కిచెన్‌ను పరిశీలించాలి. నాణ్యమైన ఆహార వస్తువులు, వంట గది పరిశుభ్రంగా ఉండేలా చూడాలి. ఆహారం వండినతరువాత తొలుత ఆ భోజనం రుచి చూడాలి. భోజనం నాణ్యతతో ఉంటేనే.. పిల్లలకు వడ్డించేందుకు అనుమతించాలి. ఈ విధులకు సంబంధించిన ఫొటోలు తీసుకుని, వాటిని రికార్డు రూపంలో భద్రపరచాలి. త్వరలోనే ఫొటోలు ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేసేలా యాప్ అందుబాటులోకి రానుంది. అప్పటివరకు ఈ ఫొటోలు జాగ్రత్త చేయాలి.

**టాస్క్‌ఫోర్స్ కమిటీ ఏం చేస్తుందంటే...**

సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలు, పాఠశాలలు, ఆసుపత్రులు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆహార భద్రత కోసం ప్రభుత్వం టాస్క్‌ఫోర్స్ కమిటీలను నియమించింది. సంబంధిత విభాగాల వారీగా ఏర్పాటయ్యే ఈ కమిటీల్లో ఆహారభద్రత కమిషనర్ లేదా ఆహార భద్రత అధికారి, సంబంధిత విభాగాధిపతి లేదా అదనపు సంచాలకులు, జిల్లా సంక్షేమాధికారి లేదా డీఈవో సభ్యులుగా ఉంటారు. ఆహార నాణ్యత లోపాల ఘటనలు, కలుషిత ఆహార కేసులు నమోదైనప్పుడు ఈ కమిటీ అక్కడి పరిస్థితుల్ని అధ్యయనం చేసి, కారణాలు అన్వేషిస్తుంది. కారణమైన బాధ్యులు, ఏజెన్సీలను గుర్తించి తగిన చర్యలు తీసుకునేలా ప్రభుత్వానికి సమగ్ర నివేదిక అందిస్తుంది.

## నిర్లక్ష్యం చేస్తే ఉద్యోగాలు పోతాయ్..

(మొదటి పేజీ తరువాయి)

అయిన ఆయన బాధ్యులపై వేటు వేయాలని కలెక్టర్లను ఆదేశించారు. పాఠశాలలు, హాస్టళ్లను తరచూ తనిఖీ చేయాలని ఆదేశించారు. విద్యార్థులను కన్నబిడ్డల్లా చూసుకోవాలని సిబ్బందిని హెచ్చరించారు. పరిశుభ్రమైన వాతావరణంలో వంట చేయాలని సూచించారు. పదే పదే హెచ్చరించినా మార్పు రాకపోవడంపై సీఎం అసహనం వ్యక్తం చేశారు. వెంటనే తనకు నివేదిక పంపాలని ఆదేశించారు. విద్యార్థులకు పెట్టే భోజనంలో నిర్లక్ష్యం వహించినట్టు తేలితే ఉద్యోగాలను కూడా తొలగిస్తామని హెచ్చరించారు. వాంకిడిలోని గురుకుల పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న శిరీష అనే విద్యార్థిని అక్టోబర్ 30వ తేదీన ఫుడ్ పాయిజన్ తో ఆస్పత్రిలో చేరింది. శిరీషతో పాటూ మొత్తం 30 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురికాగా శిరీష పరిస్థితి విషమించింది. రాత్రి భోజనం తరవాత విద్యార్థినులు ఆస్వస్థతకు గురవ్వడంతో వెంటనే ఆస్పత్రికి తరలించారు. అయితే శిరీష పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ కు తరలించారు. నెలరోజులుగా చికిత్స పొందుతున్న విద్యార్థిని పరిస్థితి విషమించి సోమవారం కన్నుమూసింది. ఘటనపై కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థిని మృతితో ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తూ విమర్శలు కురిపిస్తున్నాయి. శిరీష ఆస్పత్రిలో ఉన్న సమయంలో బీఆర్ఎస్ నాయకులు వెళ్లి పరామర్శించారు. ప్రభుత్వాన్ని విమర్శించడంతో కాంగ్రెస్ నేతలు కౌంటర్ ఇచ్చారు. బీఆర్ఎస్ హయాంలో గురుకులాలను పట్టించుకోకపోవడం వల్లనే ఇలాంటి దుస్థితి వచ్చిందని ఆరోపించారు.

**అధికారులపై హైకోర్టు ఆగ్రహం**

నారాయణపేట జిల్లా మాగనూరులో ఫుడ్ పాయిజన్ ఘటన చోటు చేసుకుంది. ఈ ఘటనపై హైకోర్టు సైతం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఫుడ్ పాయిజన్ తీవ్రమైన చర్యగా కోర్టు భావించింది. అధికారులు నిద్రపోతున్నారా? అని మండిపడింది. వారంలో మూడుసార్లు భోజనం కలుషితం అయితే అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించింది. పిల్లలు చనిపోతే తప్ప స్పందించరా? అని నిలదీసింది. అధికారుల నిర్లక్ష్యానికి ఇది నిదర్శనమని పేర్కొంది. ప్రభుత్వం ఇలాంటి ఘటనలను సీరియస్ గా తీసుకోవడంలేదని మండిపడింది. దీంతో వారం రోజుల్లో కౌంటర్ దాఖలు చేస్తామని ప్రభుత్వం తరపు న్యాయవాది చెప్పారు. ఆయన స్పందనపైనా కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. వివరాల సేకరణకు వారం రోజులు ఎందుకని, ఆదేశాలు జారీ చేస్తే కానీ పనిచేయరా? అని ప్రశ్నించింది. ఇప్పుడు సీఎం సైతం అధికారులను హెచ్చరించారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

# తిరుమల తరహాలో శ్రీశైల క్షేత్రం అభివృద్ధి..

తిరుమల క్షేత్ర తరహాలోనే శ్రీశైల మహా క్షేత్రం అభివృద్ధికి సమగ్ర వివరాలతో మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసేందుకు నివేదికలు ఇవ్వాలని సంబంధిత అధికారులను నంద్యాల జిల్లా కలెక్టర్ జీ రాజకుమారి ఆదేశించారు. గురువారం కలెక్టర్ ఛాంబర్ లో శ్రీశైల మహా క్షేత్ర అభివృద్ధిపై జాయింట్ కలెక్టర్ సీ విష్ణు చరణ్‌తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్, శ్రీశైలం దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ చంద్రశేఖర్ ఆజాద్, ఆత్మకూరు డీఎఫ్ఓ సాయిబాబా, ఆత్మకూరు ఆర్డీఓ నాగజ్యోతి, సర్వే ల్యాండ్ ఏడీ జయరాజు తదితర అధికారులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జీ రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పర్యాటకరంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నదన్నారు. ఈ నేపథ్యంలో శ్రీశైలం మహా క్షేత్రాన్ని తిరుమల స్థాయిలో అభివృద్ధి చేసేందుకు మాస్టర్ ప్లాన్ రూపొందించి నివేదికలు పంపాలని గత సోమవారం ఉప ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన దేవాదాయ, పర్యాటక, ఆర్ అండ్ బీ మంత్రుల కమిటీ సమావేశంలో నిర్దేశించారన్నారు. ఈ మేరకు జిల్లాలో శ్రీశైల మహా క్షేత్ర అభివృద్ధికి సంబంధించి సమగ్ర కార్యాచరణ ప్రణాళికకు అవసరమయ్యే నివేదికలను శు



క్రవారం సాయంత్రంలోగా అందజేయాలని దేవాదాయ, అటవీ, సర్వే అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వచ్చే రెండేండ్లలో తిరుమల క్షేత్ర తరహాలో శ్రీశైలం క్షేత్రాన్నిఅభివృద్ధి చేసేందుకు సీఎం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని కలెక్టర్ జీ రాజకుమారి చెప్పారు. కనుక సంబంధిత అధికారులు సానుకూల దృక్పథంతో నివేదికలు తయారు చేసి ఇస్తే మాస్టర్ ప్లాన్ రూపొందించి ప్రభుత్వానికి నివేదిస్తామని కలెక్టర్ తెలిపారు. గతంలో దేవాదాయ, అటవీ శాఖలు సంయుక్తంగా నిర్వహించిన సర్వే నివేదికలను కూడా పొందుపరచాలని సర్వే అండ్ ల్యాండ్స్ ఏడీని ఆదేశించారు. భారత ప్రభుత్వం నిర్దేశించిన అటవీ విస్తీర్ణం, అటవీ సరిహద్దుల సర్వే, గజిట్ నోటిఫికేషన్, నందికొట్కూరు రిజర్వ్ ఫారెస్ట్, వన్యప్రాణుల నిషేధిత భూములు సంబంధిత వివరాలతో నివేదికలు అందజేయాలని డీఎఫ్ఓను కలెక్టర్ ఆదేశించారు. శ్రీశైల దేవస్థానం ఆధీనంలో ఉన్న భూములు, అటవీ సరిహద్దుల నుండి రక్షణ గోడలు, తిరుమల తరహాలో శ్రీశైల క్షేత్ర అభివృద్ధికి నివేదికలను అందజేయాలని శ్రీశైలం దేవస్థానం ఈవో చంద్రశేఖర్ ఆజాద్‌ను కలెక్టర్ ఆదేశించారు. శ్రీశైల క్షేత్ర అభివృద్ధికి గతంలో మంత్రుల కమిటీ సూచించిన అంశాలు, తయారు చేసిన నివేదికలను కూడా అందజేయాలన్నారు. సున్నిపెంట నుండి శ్రీశైలం వరకు 2.5 కిలోమీటర్ల ఐకానిక్ బ్రిడ్జి ఏర్పాటు ప్రతిపాదనలు, రహదారి విస్తరణ పనులు కూడా మాస్టర్ ప్లాన్ నివేదికలో పొందుపరుస్తామని కలెక్టర్ తెలిపారు.

# జార్ఖండ్ సీఎంగా హేమంత్ సోరెన్ ప్రమాణ స్వీకారం

జార?ండ్ రాష్ట్ర 14వ ముఖ్యమంత్రిగా హేమంత్ సోరెన్ ప్రమాణ స్వీకారం చేశారు. జార?ండ్ రాజధాని రాంచీలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆ రాష్ట్ర గవర్నర్ సంతోష్ గాంగ్వార్.. హేమంత్ సోరెన్‌తో సీఎంగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఆయనతోపాటు పలువురు ఎమ్మెల్యేలు.. మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలతోపాటు ఇండియా కూటమిలోని మిత్ర పక్ష పార్టీల అధినేతలు ఈ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యారు. పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ, ఢిల్లీ మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్, ఆయన సతీమణి సునీత కేజ్రీవాల్‌తోపాటు పంజాబ్ సీఎం భగవంత్ సింగ్ మాన్, సమాజవాదీ పార్టీ అధినేత, మాజీ సీఎం అఖిలేష్ యాదవ్, ఆర్‌జేడీ నేత తేజస్వీ యాదవ్, డీఎంకే నేత, మంత్రి ఉదయనిధి స్టాలిన్ తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. 81 స్థానాలున్నా జార?ండ్ అసెంబ్లీకి రెండు విడతలుగా పోలింగ్ జరిగింది. నవంబర్ 13, 20 తేదీల్లో పోలింగ్ నిర్వహించారు. ఈ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు నవంబర్ 23న వెలువడ్డాయి. ఈ ఎన్నికల్లో ఇండియా కూటమిలోని జార?ండ్ ముక్తి మోర్చా అత్యధిక



స్థానాలను.. అంటే ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన స్థానాలను గెలుచుకుంది. అలాగే మిత్ర పక్షాలు కాంగ్రెస్, ఆర్జేడీ, సీపీఐ ఎంఎల్ (ఎల్) తదితర పార్టీలు సైతం బరిలో నిలిపిన అభ్యర్థులు గెలిచారు. ఇక బీజేపీతోపాటు దాని భాగస్వామ్య పక్షాలు కొన్ని స్థానాలను మాత్రమే ఈ ఎన్నికల్లో దక్కించుకుంది. జార?ండ్ రాష్ట్రానికి నాలుగోసారి హేమంత్ సోరెన్ ఈ రోజు ప్రమాణ స్వీకారం చేశారు. అయితే ఈ ఏడాది మొదట్లో భూ కుంభకోణంలో మనీ ల్యాండరింగ్ వ్యవహారంలో నాటి సీఎం హేమంత్ సోరెన్‌ను ఈడీ అరెస్ట్ చేసింది. దీంతో ఆయన తన సీఎం పదవికి రాజీనామా చేశారు. నాటి నుంచి ఆయన బిర్సా ముండా జైల్లోనే ఉన్నారు. దాంతో జార?ండ్ సీఎంగా హేమంత్ సోరెన్ సమీప బంధువు చంపయి సోరెన్ బాధ్యతలు చేపట్టారు. అయితే ఇటీవల హేమంత్ సోరెన్‌కు బెయిల్ మంజురుపై విడుదలయ్యారు. దీంతో జార?ండ్ సీఎంగా హేమంత్ సోరెన్ బాధ్యతలు చేపట్టనుండడంతో.. చంపయి సోరెన్ తన సీఎం పదవికీ రాజీనామా చేయాల్సి వచ్చింది. ఇక హేమంత్ సోరెన్ సీఎంగా బాధ్యతలు చేపట్టిన కొద్ది రోజులకే.. చంపయి సోరెన్ బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. ఇక ఎన్నికల షెడ్యూల్ విడుదలైన అనంతరం జార?ండ్‌లో అధికార పీఠాన్ని కైవసం చేసుకొనేందుకు బీజేపీ దాని మిత్ర పక్షాలు వ్యూహాత్మకంగా వ్యవహరించారు. కానీ జార?ండ్ ఓటర్లు మాత్రం ఇండియా కూటమిలోని జేఎంఎం దాని మిత్రపక్షాలకే తమ మద్దతు ప్రకటించారు. దీంతో ఆ రాష్ట్రంలో అధికార పీఠాన్ని హేమంత్ సోరెన్ సారథ్యంలోని పార్టీ హస్త గతం చేసుకున్నాయి.

## ప్రధాని మోదీ హత్యకు ప్లాన్ అంటూ బెదిరింపు కాల్.. అప్రమత్తమైన పోలీసులు



ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి హత్య బెదిరింపులు వచ్చాయి. ఓ మహిళ ముంబై పోలీసులకు ఫోన్ చేసి ఈ బెదిరింపులకు పాల్పడింది. ప్రధాని హత్యకు ప్లాన్ చేస్తున్నట్లు పేర్కొంది. గురువారం ఉదయం ముంబై పోలీసు కంట్రోల్ రూమ్‌కు ఓ ఫోన్ కాల్ వచ్చింది. ప్రధాని హత్యకు ప్లాన్ చేస్తున్నట్లు ఫోన్ చేసిన వ్యక్తి బెదిరించారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు ఫోన్‌కాల్‌ను ట్రేస్ చేయగా.. 34 ఏళ్ల మహిళ ఈ బెదిరింపులకు పాల్పడినట్లు తేలింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడిన మహిళను పట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. సదరు మహిళ మానసిక పరిస్థితి బాగోలేదని పోలీసులు భావిస్తున్నారు.

## జమ్ముకశ్మీర్‌లో భూకంపం.. భయాందోళన చెందిన జనం

జమ్ముకశ్మీర్‌లో భూకంపం సంభవించింది. దీంతో ప్రజలు భయాందోళన చెందారు. తమ ఇళ్ల నుంచి బయటకు పరుగులుతీశారు. గురువారం సాయంత్రం 4.19 గంటలకు భూకంపం సంభవించిందని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ (ఎన్‌సీఎస్) తెలిపింది. రిక్టర్ స్కేల్‌పై 5.8 తీవ్రత నమోదైనట్లు పేర్కొంది. ఆఫ్ఘనిస్థాన్, తజికిస్థాన్ సరిహద్దు ప్రాంతంలో భూకంప కేంద్రం ఉన్నట్లు వెల్లడించింది. భూమి లోపల 209 కిలోమీటర్ల దూరంలో భూకంపం సంభవించినట్లు వివరించింది. కాగా, భూకంపం వల్ల జమ్ముకశ్మీర్‌లోని లోయ ప్రాంతంలో భూ ప్రకంపనలు కనిపించాయి. భూమి కంపించడంతో ప్రజలు భయాందోళన చెందారు. తమ ఇళ్ల నుంచి బయటకు పరుగులుతీశారు.

## దక్షిణ కొరియాలో భీకర హిమపాతం.. 120 ఏళ్ల రికార్డు బ్రేక్



దక్షిణ కొరియా రాజధాని సియోల్ నగరంలో.. వరుసగా రెండో రోజు తీవ్ర స్థాయి హిమపాతం కురిసింది. దీంతో ఆ నగరం అంతా మంచు దుప్పటి పరిచినట్లు అయ్యింది. డజన్ల సంఖ్యలో విమానాలను రద్దు చేశారు. బోట్లు కూడా రద్దు అయ్యాయి. చలి తీవ్రత తట్టుకోలేక కనీసం అయిదు మంది మృతిచెంది ఉంటారని భావిస్తున్నారు. గడిచిన శతాబ్ధ కాలంలో ఇంత భారీ స్థాయిలో హిమపాతం కురవడం ఇది మూడోసారి. రికార్డుల ప్రకారం 1907 నుంచి ఇప్పటి వరకు మూడుసార్లు మాత్రమే సియోల్‌లో ఈ స్థాయిలో మంచు కురిసింది. సియోల్ నగరంలోని అనేక ప్రాంతాల్లో సుమారు 40 సెంటీమీటర్ల మేర మంచు పేరుకుపోయింది. దీంతో దాదాపు 140 విమానాలను రద్దు చేశారు. గ్యాంగ్వాన్ ప్రావిన్సులోని వోంజు నగరంలో సుమారు 53 వాహనాలు ఒకదాన్ని ఒకటి ఢీకొన్నాయి. ఆ ఘటనలో 11 మంది గాయపడ్డారు. సియోల్‌లోని ప్రధాన విమానాశ్రయం ఇంచియాన్‌లో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. విమానాలు దాదాపు రెండు గంటల పాటు ఆలస్యంగా నడిచాయి. గియాంగి ప్రావిన్సులో ఉన్న వందలాది స్కూళ్లను మూసివేశారు. పొరుగుదేశమైన ఉత్తర కొరియాలో కూడా తీవ్ర స్థాయిలో మంచు కురిసింది. సుమారు 10 సెంటీమీటర్ల మేర మంచు పేరుకుపోయింది.

## అరెస్ట్ వారెంట్‌ను రద్దు చేయండి.. ఐసీసీని ఆశ్రయించిన ఇజ్రాయెల్


ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహూ పై ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్టు అరెస్టు వారెంట్ జారీ చేసిన విషయం తెలిసిందే. ఆయనతో పాటు ఇజ్రాయెల్ మాజీ రక్షణ శాఖ మంత్రి యోవ్ గల్లెంట్, హమాస్ అధికారులపైనా ఈ వారెంట్లు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఆ అరెస్టు వారెంట్‌ను రద్దు చేయాలని కోరుతూ ఇజ్రాయెల్ ఐసీసీని ఆశ్రయించింది. ఈ మేరకు న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేసింది. ఈ విషయాన్ని ఇజ్రాయెల్ ప్రధాని కార్యాలయం ఓ ప్రకటనలో వెల్లడించింది.గాజాలో చేస్తున్న యుద్ధంలో యుద్ధనేరాలకు, మానవతా వ్యతిరేక నేరాలకు పాల్పడ్డారనే ఆరోపణలతో నెతన్యాహూ, గల్లెంట్‌పై, 2023 అక్టోబరులో ఇజ్రాయెల్‌పై దాడికి పాల్పడినందున హమాస్ అధికారులపై ముగ్గురు సభ్యుల ధర్మాసనం అరెస్టు వారెంట్లు జారీ చేసింది. హత్య, హింస, అమానవీయ చర్యలు, మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలకు వారు పాల్పడినట్లు ఆరోపించింది. గాజాపై దాడులతోపాటు పౌరులకు ఆహారం, నీరు, వైద్య సహాయం



వంటివి అందకుండా చేశారని ఆరోపించింది. పిల్లలతో సహా మరణాలు, తీవ్రమైన మానవ సంక్షోభానికి ఇది దారితీసినట్లు పేర్కొంది. గతేడాది అక్టోబర్ 7న గాజాపై పట్టున్న హమాస్ ఇజ్రాయెల్‌పై మెరుపుదాడులు చేసింది. వందలాది మంది ఇజ్రాయెల్ పౌరులను చంపడంతోపాటు పలువురిని బంధించి గాజాకు తరలించారు. దీనికి ప్రతీకారంగా ఇజ్రాయెల్ ఆర్మీ గాజాపై దాడులు చేసింది. మహిళలు, పిల్లలతో సహా వేలాది మంది మరణించారు. వైమానిక దాడుల్లో ఆసుపత్రులు, స్కూళ్లు వంటివి నేలమట్టమయ్యాయి.

## డీజీపీ-ఐజీపీ సదస్సుకు ఖలిస్థానీ టెర్రరిస్ట్ పన్నూన్ బెదిరింపు.. భారీగా భద్రతా ఏర్పాట్లు

మూడు రోజులపాటు జరుగనున్న డైరెక్టర్ జనరల్స్/ఇన్‌స్పెక్టర్ జనరల్స్ ఆఫ్ పోలీస్ (డీజీపీ-ఐజీపీ) కాన్ఫరెన్స్‌కు అంతరాయం కలిగిస్తామని ఖలిస్థానీ ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నూన్ బెదిరించాడు. ప్రధాని మోదీ, కేంద్ర హెూం మంత్రి అమిత్ షా, జాతీయ భద్రతా సలహాదారుడు అజిత్ దోవల్, ఇంటెలిజెన్స్ అధికారులు పాల్గొనే ఈ సదస్సును లక్ష్యంగా చేసుకుంటామని నిషేధిత సిక్స్ ఫర్ జస్టిస్ (ఎస్‌ఎఫ్‌జే) వ్యవస్థాపకుడైన ఆ ఉగ్రవాది వీడియో ద్వారా హెచ్చరించాడు. ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లో శు క్రవారం నుంచి మూడు రోజుల పాటు డీజీపీ-ఐజీపీ సదస్సు జరుగనున్నది. కాగా, ఖలిస్థానీ టెర్రరిస్ట్ పన్నూన్ బెదిరింపు నేపథ్యంలో భువనేశ్వర్ పోలీసులు అప్రమత్తమయ్యారు. డైరెక్టర్ జనరల్స్/ఇన్‌స్పెక్టర్ జనరల్స్ ఆఫ్ పోలీస్ కాన్ఫరెన్స్-2024కు భారీగా భద్రతా ఏర్పాట్లు చేశారు. బీఎస్‌ఎఫ్, సీఆర్పీఎఫ్, క్విక్ రియాక్షన్ టీమ్స్‌తోపాటు విధ్వంస నిరోధక తనిఖీ బృందాలను మోహరించారు. భువనేశ్వర్‌లోని పలు ప్రాంతాల్లో పెట్రోలింగ్, బ్లాకింగ్‌లను ముమ్మరం చేశారు. సీసీటీవీ, మానవ నిఘా బృందాలతో నగరంలోని భద్రతను పర్యవేక్షిస్తున్నారు. మరోవైపు మూడు రోజుల పాటు జరిగే డీజీపీ-ఐజీపీ సదస్సుకు ప్రధాని మోదీ, హెూంమంత్రి అమిత్ షా, జాతీయ సలహాదారుడు అజిత్ దోవల్, ఇంటెలిజెన్స్ బ్యూరో సీనియర్ అధికారులు, అన్ని రాష్ట్రాల



డీజీపీలు, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్) డీజీ, రీసెర్చ్ అండ్ అనాలిసిస్ వింగ్ (ఆర్ఏడబ్ల్యూ), నేషనల్ సెక్యూరిటీ గార్డ్ (ఎన్ఎస్‌జీ), స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్ (ఎస్పీజీ) చీఫ్‌లు హాజరవుతారు.



## వచ్చే నెల 4న శ్రీహరికోట నుంచి పీఎస్ఎల్‌వీ సి.59 రాకెట్ ప్రయోగం

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో వచ్చే నెల 4న ఏపీలోని తిరుపతి జిల్లా శ్రీహరికోట నుంచి పీఎస్ఎల్‌వీ సి.59 రాకెట్ ప్రయోగించనుంది. 4న సాయంత్రం 4.08 రాకెట్‌ను ప్రయోగించనున్నారు. శ్రీహరికోట షార్‌లోని ప్రయోగ వేదికకు సంబంధించిన మొబైల్ సర్వీస్ టవర్ లో పీఎస్ఎల్వీ సీ59 రాకెట్ అనుసంధానం పనులు చురుకుగా జరుగుతున్నాయి. సీ59 రాకెట్ ద్వారా యూరోపియన్ స్పేస్ ఏజెన్సీకి చెందిన ప్రోభా-3 అనే ఉపగ్రహంతో పాటు మరో నాలుగు చిన్నతరహా ఉపగ్రహాలను వాణిజ్యపరంగా ప్రయోగించనున్నారు. డిసెంబర్ 24న పీఎస్ఎల్వీ సీ60 మరో రాకెట్‌ను ఇస్రో (%×ూ=ా%) ప్రయోగించనుంది. ఈ రాకెట్ ద్వారా రిశాట్-1బీ అనే ఉపగ్రహంతో పాటు మరో నాలుగు వాణిజ్యపరమైన ఉపగ్రహాలను ప్రయోగించబోతున్నారు.



## అణ్వాయుధ సామర్థ్యం కలిగిన బాలిస్టిక్ క్షిపణిని పరీక్షించిన ఇండియా

అణ్వాయుధ సామర్థ్యం కలిగిన ఖండాంతర బాలిస్టిక్ క్షిపణని .. భారత్ బుధవారం విజయవంతంగా పరీక్షించింది. జలాంతర్గామి నుంచి ఆ క్షిపణిని పరీక్షించారు. సుమారు 3500 కిలోమీటర్ల దూరం ఆ మిస్సైల్ ప్రయాణించగలదు. ఐఎన్ఎస్ అరిఘాత్ సబ్‌మెరైన్ నుంచి అణ్వాయుధ సామర్థ్యం కలిగిన బాలిస్టిక్ క్షిపణిని పరీక్షించారు. కే-4 మిస్సైల్ పరీక్షను విజయవంతంగా నిర్వహించినట్లు భారత్ తెలిపింది. అయితే ఈ మిస్సైల్ వ్యవస్థకు చెందిన మరిన్ని పరీక్షలను నేవీ నిర్వహించనున్నది. భారత నౌకాదళంలో అణ్వాయుధ సామర్థ్యం కలిగిన.. ఐఎన్ఎస్ అరిహంత్, అరిఘాట్ జలాంతర్గాములు ఉన్నాయి. ఆ రెండు సబ్‌మెరైన్ల నుంచి బాలిస్టిక్ క్షిపణులను పరీక్షించవచ్చు. అరిఘాట్ సబ్‌మెరైన్‌ను ఆగస్టులో జలప్రవేశం చేశారు. విశాఖపట్టణంలోని షిప్ బిల్డింగ్ సెంటర్‌లో ఆ జలాంతర్గామి జలప్రవేశం చేసింది. అణ్వాయుధ సామర్థ్యం కలిగిన మూడవ జలాంతర్గామి వచ్చే ఏడాది నేవీ దళంలో చేరనున్నది.



## మీ తీరు పద్ధతిగా లేదు.. ప్రతిపక్ష సభ్యులపై రాజ్యసభ ఛైర్మన్ ఆగ్రహం..

శీతాకాల సమావేశాలు ప్రారంభమై నేటికి మూడు రోజులైంది. మూడు రోజుల నుంచి ఉభయసభలను అమెరికాలో అదానీ సంస్థపై కేసుల అంశం కుదిపేస్తుంది. అదానీ సంస్థపై కేసుల గురించి చర్చించాలని ప్రతిపక్షాలు పట్టుబడుతున్నాయి. దాంతో సభలు వాయిదాపడుతూ వస్తున్నాయి. గురువారం కూడా ప్రతిపక్షాల ఆందోళనల నడుమ ఉభయసభలు రేపటికి వాయిదాపడ్డాయి. ఈ క్రమంలో పెద్దల సభను రేపటికి వాయిదా వేసే ముందు రాజ్యసభ ఛైర్మన్, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ ప్రతిపక్ష సభ్యులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఛాంబర్ కేవలం చర్చలకు వేదిక కాదని, అంతకంటే ఎక్కువని, సభ ప్రతిష్ఠను దిగజార్చే చర్యలకు పూనుకోవద్దని ధన్‌కర్ మండిపడ్డారు. పార్లమెంట్‌లో ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడంపై చర్చలు జరగాలని అన్నారు. పార్లమెంటరీ వివాదం ప్రజాస్వామ్యాన్ని బలహీనం చేస్తుందని అసహనం వ్యక్తం చేశారు.



## పార్లమెంట్‌లో ఆగని రభస.. ఉభయ సభలు రేపటికి వాయిదా

పార్లమెంట్ ఉభయసభల్లో వరుసగా మూడో రోజు కూడా రభస కొనసాగింది. అమెరికాలో అదానీ సంస్థపై కేసుకు సంబంధించి చర్చ చేపట్టాలని కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు డిమాండ్ చేయడంతో ఉభయసభల్లో గందరగోళం నెలకొంది. దాంతో ముందుగా ఉభయసభలను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు. మధ్యాహ్నం 12 గంటలకు సభలు పునఃప్రారంభమైన తర్వాత కూడా ఉభయసభల్లో సేమ్ సీన్ రిపీట్ అయ్యింది. దాంతో సభలు రెండు రేపటికి వాయిదాపడ్డాయి. ఇవాళ ఉదయం లోక్‌సభ ప్రారంభం కాగానే ఇటీవల జరిగిన ఉప ఎన్నికల్లో కొత్తగా ఎన్నికైన ఎంపీలు ప్రమాణస్వీకారాలు చేశారు. వాయనాడ్ ఎంపీగా కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు ప్రియాంకాగాంధీ వాద్రా, నాందేడ్ ఎంపీగా రవీంద్ర వసంత్‌రావు చవాన్ ప్రమాణం చేశారు.

# బడుగుల జీవితాల్లో అక్షర జ్యోతులు వెలిగించిన జ్ఞానజ్యోతి... మహాత్మా జ్యోతిరావు పూలే...!

**మహిళామణులకు పూలే.. పూలబాట.**

**పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి.**

**విక్కుర్తి లక్ష్మీనారాయణ ప్రధానోపాధ్యాయుడు.**

**రాజన్న సిరిసిల్ల వేములవాడ నవంబర్ 28 (ప్రజాతీర్పు, ప్రతినిధి, టి.ఎన్.స్వామి):**



భారత సామాజిక సేవకుడు, మేధావి,కుల వ్యతిరేక సామాజిక సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే 134 వ, వర్థంతి సందర్భంగా వేములవాడ మున్సిపాలిటీ లోని న్యూ అర్బన్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ " కులం పేరుతో తరతరాలుగా అన్ని రకాలుగా అణచివేతకు గురవుతున్న బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్గించి , వారి హక్కుల కోసం పోరాడి , సాధికారిత కల్పన కు కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని, థామస్ ఫేయిన్ రచించిన మానవహక్కుల పుస్తకం ద్వారా ప్రభావితమై జ్యోతిరావు పూలే అణచివేతలపై ధిక్కార స్వరమై నిలిచాడని, పశువుల కంటే హీనంగా చూస్తున్న అణగారిన కులాల వారి కోసం తమ జీవితాన్ని ధారపోసిన పుణ్య దంపతులు పూలే దంపతులని,విద్య లేకపోవడం వల్లనే వివేకం లేదని , ఆలోచన లేకుండా బతుకుతున్న జీవితాల్లో అక్షర జ్యోతులు వెలిగించిన జ్ఞానజ్యోతి పూలే అని, పూలే అంటరానితనం,కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణ కు పాటుపడ్డారని, పూలే సతీమణి భారత దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే మహిళా విద్యకు మార్గదర్శకంగా నిలిచారని, పూలే అతి తక్కువ కాలం పాఠశాల కు వెళ్లినప్పటికీ పుస్తక పఠనం పట్ల ఆసక్తిని పెంచుకుని, ప్రతిరోజూ నిద్ర కు ఉపక్రమించే ముందు లాంతరు వెలుతురులో చదువుకునే వాడని, చిన్నప్పుడే మానవ హక్కుల సూత్రాలపై విజ్ఞానం సంపాదించాడని, పూలే కు చిన్నప్పటి నుంచే శివాజీ అంటే అభిమానం ఎక్కువ అని, శివాజీ, జార్జ్ వాషింగ్టన్ ల జీవిత చరిత్రలు ప్రభావితం చేయడం వల్ల దేశభక్తి, నాయకత్వ లక్షణాలు అలవాటయ్యాయని, థామస్ రచించిన మానవహక్కుల పుస్తకం పూలే ఆలోచనలను ప్రభావితం చేసిందని,1848 లో జరిగిన బ్రాహ్మణ స్నేహితుడి వివాహం లో పూలే బిసి 'మాలి' కుటుంబానికి చెందిన వాడవ్వడం వల్ల కుల వివక్షత కు గురయ్యారని,ఆ క్షణం నుంచి కుల వివక్షత పై పోరాడాలని నిశ్చయించుకున్నాడని, సమాజం లో సగభాగం గా ఉన్న స్త్రీలు అభివృద్ధి చెందక పోతే సమాజం అభివృద్ధి చెందదని అందువల్ల స్త్రీలు విద్యావంతులు కావాలని పూలే భావించాడని, ఇతరులకు ఆదర్శంగా ఉండాలని ముందుగా తన భార్య సావిత్రి బాయి పూలే ను పాఠశాల కు పంపించాడని, 1848 ఆగష్టు లో భారత దేశంలోనే మొదటి బాలికల పాఠశాల ను ప్రారంభించాడని,ఆ పాఠశాల లో అన్ని కులాల వారికి ప్రవేశం కల్పించడం,అంటరాని వారికి కూడా బోధించ వలసి రావడం తో ఉపాధ్యాయులు ఎవరూ ముందుకు రాలేదని, చివరికి పూలే తన భార్య సావిత్రి బాయి పూలే సహాయం తో పిల్లలకు పాఠాలు బోధించేలా చేశాడని, బ్రిటిష్ ప్రభుత్వం ప్రాథమిక విద్య ను నిర్లక్ష్యం చేయడాన్ని పూలే విమర్శించారని, ఆనాడు బాల్య వివాహాలు సర్వ సాధారణంగా జరిగేవని, ముసలి వారికిచ్చి పెళ్లి చేయడం వల్ల చిన్నతనంలోనే మహిళలు వితంతువులు అయ్యేవారని, వీరు మళ్లీ పెళ్లి చేసుకోవడం సమాజం అంగీకరించేది కాదని, అందువల్ల వితంతు పునర్వివాహం పట్ల ప్రజల్లో చైతన్యం తీసుకవచ్చాడని, స్వయంగా వితంతువులకు వివాహాలు జరిపించాడని,1864 లో బాలహత్య ప్రతిబంధకాలు గృహ స్థాపించి వితంతువులైన గర్భిణీ స్త్రీలకు అండగా నిలిచారని,ఈ కేంద్రంలో జన్మించిన ఒక బ్రాహ్మణ వితంతువు కుమారుడు యశ్వంత్ ను పూలే దంపతులు దత్తత తీసుకున్నారని,దేశమనే దేహానికి శూద్రులు ప్రాణం, రక్తనాళాలలాంటివారని చెప్పారని, సామాజిక ప్రజాస్వామ్యం సాధించడం భారతదేశానికి ముఖ్యమనే మహత్తర సందేశం అందించిన మహాత్మా జ్యోతిరావు పూలే తన గురువు అని అంబేద్కర్ ప్రకటించాడని, దక్షిణాఫ్రికా జాతీయోద్యమ నాయకుడు నెల్సన్ మండేలా భారతదేశ పర్యటనకు వచ్చిన సందర్భంలో పూలే రచించిన మహత్తర గ్రంథం ' గులాం గిరీ ' మరియు సమాజంలో వెనుకబడిన వర్గాల ప్రజలు, మహిళల అభ్యున్నతి కోసం కృషి చేసిన పూలే కు ' మహాత్మా ' బిరుదు ఇచ్చారని, దీర్ఘకాలిక జబ్బుతో బాధపడుతూ, నిరంతరం సమ సమాజ స్థాపన కోసం పరితపించిన మహాత్మా జ్యోతిరావు పూలే 1890 నవంబర్ 28 న, కన్నుమూశారని, పూలే ఆశయ సాధన కోసం కృషి చేయడమే మనం వారికిచ్చే ఘన నివాళి "అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, బుడంగారి విజయ, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## గౌతమ్ నగర్ చౌరస్తా లో మహాత్మ జ్యోతిరావు పూలే కు నివాళులు

**మల్కాజిగిరి ప్రజా తీర్పు ప్రతినిధి :-**

మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు నేటి యువత కృషి చేయాలని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకొని గౌతమ్ నగర్ చౌరస్తా లో నిర్వహించిన వర్ధంతి వేడుకలలో స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ తో పాటు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బాల్యవివాహాల రద్దు అంటరానితల నిర్మూలన తోపాటు నిరక్ష రాసే అతను అక్షరాస్యతగా తీర్చిదిద్దిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అన్నారు.



## ఇరుముడితో శబరికి పయనమైన అయ్యప్ప స్వాములు...

**కూకట్ పల్లి నవంబర్ 28(ప్రజాతీర్పు) :**

నలభై ఒక్క రోజుల పాటు కఠిన నియమాలతో అయ్యప్ప దీక్షను పూర్తి చేసుకున్న అయ్యప్ప స్వాములు మణికంఠుని దర్శనం కోసం శబరి యాత్రకు బయలుదేరారు. కూకట్ పల్లి వివేకానంద నగర్ లోని అయ్యప్ప స్వామి ఆలయంలో శబరిమల యాత్రకు బయలుదేరే అయ్యప్ప స్వాములు ముందుగా అయ్యప్ప స్వామికి పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు యోగేశ్వర శర్మ గురు స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప మాలాధారణ దీక్ష స్వాములకు ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం ఇరుముడి కట్టుకున్న మలాదారుణదీక్ష స్వాములు గురు స్వామి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో సన్నిధానం స్వాములు శ్రీధర్ గురుస్వామి, శ్రీకాంత్ గద స్వామి, కన్నె స్వాములు మల్లేష్ స్వామి, అనిల్ కుమార్ స్వామి లు అయ్యప్ప శబరి యాత్రకు బయలుదేరారు. అనంతరం ఇరుముడిని తలపై పెట్టి యాత్రను ప్రారంభించారు. ఇరుముడిని తలపై పెట్టుకున్న స్వాములు స్వామి శరణాలు చేస్తూ... ముందుకుసాగారు. కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఇరుముడి కార్యక్రమానికి హాజరై అయ్యప్ప స్వామి కృపకు పాత్రులయ్యారు. అనంతరం వీరికి భక్తులు, మహిళలు, బంధువులు మంగళహారతులతో ఘనంగా సాగనంపారు.



## నేడు కొత్తకొండలో మంత్రి పొన్నం పర్యటన

**భీమదేవరపల్లి నవంబర్ 28( ప్రజాతిర్పు విలేఖరి )**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండలోని అభివృద్ధి పనులకు రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం ఉదయం విచ్చేస్తున్నట్లు జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలుగూరి రాజు ఒక ప్రకటనలో తెలిపారు శుక్రవారం ఉదయం 7 గంటలకు మంత్రి పొన్నం ప్రభాకర్ కొత్త కొండ లోని శ్రీ వీరభద్ర స్వామి దేవాలయాన్ని సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు చేస్తారు అనంతరం ఆలయ సమీపంలోని గుట్ట పైకి భక్తులు కాలినడకన వెళ్లడానికి గాను రూ 10 లక్షలతో నిర్మించదలచిన మెట్ల మార్గానికి మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేస్తారని కొలువురి రాజు ఆ ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా కొండ పైకి నిర్మించదలచిన మెట్ల మార్గాన్ని గురువారం రోజున కోలుగూరు రాజు నేతృత్వంలో ఆలయ ఈవో కిషన్ రావు తో పాటు ఆలయ సిబ్బంది, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.




## ప్రజాపాలనలో ఫుడ్ పాయిజన్‌తో శవాలుగా మారుతున్న విద్యార్థులు....!

**రోజు రోజుకు విద్య వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.**

**ఫుడ్ పాయిజన్ ద్వారా అస్వస్థకు గురైన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలి.**

**ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్.**

**రాజన్న సిరిసిల్ల వేములవాడ నవంబర్ 28 (ప్రజాతీర్పు, ప్రతినిధి, టి.ఎన్.స్వామి):**

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వేములవాడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలకు నిరసనగా స్థానిక తెలంగాణ చౌక్ లో విద్యార్థులతో కలిసి నిరసన తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ రాష్ట్రంలో రోజురోజుకు ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కేసులు వెలుగు చూస్తున్న ప్రభుత్వం కనీసం స్పందించడం లేదని అన్నారు, రోజురోజుకు విద్యా వ్యవస్థను రేవంత్ రెడ్డి ప్రభుత్వం భ్రష్టు పట్టిస్తుందని, అందులో భాగంగానే రోజుకో జిల్లాలో ఫుడ్ పాయిజన్ , విద్యార్థులు అస్వస్థకు గురవుతున్నారని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజన అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఫుడ్ పాయిజన్ తో విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు రాష్ట్రంలో రోజురోజుకు ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కేసులు వెలుగు చూస్తున్న, ప్రభుత్వం కనీసం స్పందించడం లేదని, కుమురం భీం జిల్లా వాంఖిడి ఘటనలో విద్యార్థిని చనిపోయిన కూడా, ఇలాంటి ఘటనలపై ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవడం లేదని, తక్షణమే రాష్ట్రంలో విద్య వ్యవస్థ పై ముఖ్యమంత్రి రివ్యూ చేసి ఈ తరహా ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ....గతంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో సైతం ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరిగి విద్యార్థులు అస్వస్థకు గురైన సంఘటనలు కూడా ఉన్నాయని భవిష్యత్తులో మళ్లీ అలాంటి సంఘటనలు పునరావృతం కాకముందే జిల్లా కలెక్టర్ గారు విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రతి ప్రభుత్వ పాఠశాల హాస్టల్ గురుకులాలు సందర్శించి నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలని కోరారు రాష్ట్రంలో నాసిరకం బియ్యం నిత్యవసర సరుకులు అందించకుండా అధికారులు తనిఖీలు చేపట్టాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని డిమాండ్ చేశారు.... లేనిపక్షంలో సమరశీల పోరాటాలు చేస్తామని హెచ్చరించారు..... ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ వేములవాడ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు సామల్ల సాయి భరత్, కదరి శివ నాయకులు ప్రభాస్, శివ సాయి, విజేంద్ర, పవన్, సాయి కుమార్, లక్ష్మణ్, ప్రవీణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మూడు నమ్మకాల నుండి ప్రజలను చైతన్యం పరిచిన సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిబాపూలే..

**(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ నవంబర్ 28)**

మూడు నమ్మకాల నుండి ప్రజలను చైతన్యం పరిచిన సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిబాపూలే అని బీసీ కులాల హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్, సుంకెటపోశెట్టి అన్నారు. బహుజన, పితామహులు మహాత్మ జ్యోతి బాపులే 134వ.వర్ధంతి. సందర్భంగ భైంసా పట్టణంలో బీసీ కులాల హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్, సుంకెటపోశెట్టి ఆధ్వర్యం లో చిట్యాల ఐలమ్మ జెండ గద్దె వద్ద మహాత్మ జ్యోతి బాపులే చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా, నివాలులు అర్పించారు. ఈ సందర్భంగ ఆయన మట్లాడుతూ, మహాత్మ జ్యోతి బాపులే జీవిత కాలంలో బడుగు బల హీన వర్గాల ప్రజలకు కుల వివక్షత, అంటరాని తనం ప్రధానంగా బీసీ లకు ముడనమ్మకాలతో, చదువుకు దూరంగా ఉంచే వారని, వీటన్నింటినీ గ్రహించిన మహాత్మ జ్యోతి బాపులే 1873లో సత్య సోదక్ సమాజ్ ను స్థాపించి, ప్రజలను చైతన్యం చేశారన్నారు, అంతె కాక తన సతీమణి అయిన మాత సావిత్రి బాయి పులే ను తానే స్వయంగా చదువు నేర్పి దేశం లొ నే మొట్టమొదటి, మహిళా ఉపాధ్యాయురాలిగా, చేసిన ఘనత ఆ మహాత్మ జ్యోతి బాపులే కేమాత్రమే,దక్కుతుందని, కొనియాడారు. ఈ కార్య క్రమం లో వివిధ, ప్రజా సంఘాల నాయకులు బి. ఎస్. ఐ. నాయకులు ఆమడే జనార్ధన్, ఏంఆర్పిఎస్. నాయకులు, గడ్డం తుకారాం, బాలేరావు నందు, సాయి చంద్, సెల్కే ఆనంద్, బీసీ నాయకులురాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ వసతి గృహాల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి..

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్.

**(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ నవంబర్ 28)**



ప్రభుత్వ వసతి గృహాల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో విద్యాశాఖ అధికారులు, కేజీబీవీల ప్రత్యేక అధికారులు, హెడ్ కుక్ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని కేజీబీవీ లలో చదివే ప్రతి విద్యార్థికి మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని అందించాలని ఆదేశించారు. ప్రభుత్వపు ఎస్ఓపి నిబంధనలను పాటిస్తూ ఆహారాన్ని వండాలన్నారు. మండలాల వారిగా కేజీబీవీ లలో ఉన్న విద్యార్థుల సంఖ్య, వారికి అందిస్తున్న భోజన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వంటకు నాణ్యమైన కూరగాయలు, సరుకులు మాత్రమే వినియోగించాలన్నారు. కూరగాయల సరఫరాదారులు వసతిగృహాలకు నాణ్యమైన కూరగాయలు, చికెన్, మటన్, కోడిగుడ్లు, అరటి పండ్లు ఇతర సరుకులను సరఫరా చేయాలన్నారు. సరఫరాదారులు అందించిన వస్తువుల నాణ్యతను ప్రత్యేకాధికారులు పరిశీలించి, వస్తువుల నాణ్యత సరిగా లేనట్లయితే వాటిని తిరిగి వెనక్కి పంపించాలని తెలిపారు. కుళ్ళిన, నిల్వ ఉంచిన కూరగాయలు, చికెన్, మటన్, కోడిగుడ్లను ఎట్టి పరిస్థితుల్లోనూ వంటకు ఉపయోగించరాదన్నారు. అన్ని సరుకులను పరిశుభ్రంగా, ఎప్పటికప్పుడు సరఫరా చేయాలని తెలిపారు. కూరగాయలను నేరుగా నేలమీద ఉంచకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. వంటకు ముందు కూరగాయలను ఉప్పు నీటితో కడగాలని సూచించారు. పుచ్చులు, పురుగులు ఉన్న కూర గాయలను వంటకు ఉపయోగించరాదన్నారు. వంటగది, స్టోర్ రూమ్, డైనింగ్ హాలును ఎప్పటికప్పుడు శుభ్రపరచుకోవాలన్నారు. వంట గదిలో దోమలు, ఈగలు, పురుగులు, బొద్దింకలు, బల్లులు, ఇతర కీటకాలు వ్యాపించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వంట మనుషులు ఇప్పటికప్పుడు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ, వంటకు ముందు చేతులు, కాళ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వంట చేసే సమయంలో తప్పనిసరిగా హెడ్ క్యాప్, మాస్క్, ఆప్రాన్ ధరించాలన్నారు. వంట పాత్రలను డిష్ వాషర్లతో ఒకటికి రెండుసార్లు శుభ్రపరచాలన్నారు. వసతి గృహాల్లోని నీటి తొట్టెలను వెంట వెంటనే శుభ్రపరచాలని తెలిపారు. విద్యార్థులకు పరిశుభ్రమైన తాగునీటిని మాత్రమే అందించాలన్నారు. బియ్యం, పప్పు దినుసులను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలన్నారు. వంట సరుకులు వసతి గృహానికి రాగానే వస్తువుల గడువు తేదీ ప్రత్యేక రిజిస్టర్లలో నమోదు చేసి ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకుంటూ ఉండాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ గడువు తీరిన వస్తువులను వంటకు ఉపయోగించరాదని తెలిపారు. విద్యార్థుల శారీరక దృఢత్వానికై అందిస్తున్న రాగి జావా నాణ్యవంతంగా ఉండాలన్నారు. మరుగుదొడ్లను, వసతి గృహ పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ పరిశుభ్రతను పాటించాలని తెలిపారు. ప్రతి వసతి గృహంలో 24 గంటల పాటు వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిలను పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అనంతరం జిల్లాలోని 18 కేజీబీవీలకు రెండేసి చొప్పున మొత్తం 36 ఇన్సునరేటర్ పరికరాలను అదనపు కలెక్టర్ చేతుల మీదుగా విద్యాశాఖ అధికారులకు అందజేశారు. ఇన్సునరేటర్ పరికరాలను అందించుటకు చొరవ చూపిన జిల్లా కలెక్టర్ కు ఈ సందర్భంగా అధికారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి పి. రామారావు, అధికారులు సలోమి కరుణ, పద్మ, వెంకటరమణ, లింబాద్రి, అన్ని కేజీబీవీల ప్రత్యేక అధికారులు, వంట మనుషులు, సరుకుల సరఫరాదారులు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వసతి గృహానికి న్యాయమూర్తి ఆకస్మిక తనికి..

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, నవంబర్ 28**

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి, గురువారం రామవరం లో ఉన్న ఎస్సీ బాలుర వసతి గృహం మరియు ఎస్సీ ఉమెన్స్ హాస్టల్ ను న్యాయమూర్తి ఆకస్మిక తనిఖీ చేసి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన సదుపాయాలు కల్పించాలని వార్డెన్‌కు ఆదేశించారు. ఈ సందర్భంగ వసతి గృహంలోని తరగతి గదులు, కిచెన్ రూం, స్టోర్ రూమ్‌లను న్యాయమూర్తి పరిశీలించారు. పారిశుధ్యం పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని హాస్టల్ సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహర మెనూను పరిశీలించి నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని హాస్టల్ వార్డెన్ కు తెలిపారు. డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి.నిరంజన్ రావు పాల్గొన్నారు.





# ఆదర్శవంతంగా పనిచేస్తున్న ప్రభుత్వ పాఠశాల

## నర్సాపురం కాంప్లెక్స్ నోడల్ ఆఫీసర్ బెక్కంటి శ్రీనివాసరావు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, నవంబర్ 28**

నాణ్యమైన విద్యా ప్రమాణాలను అందించడంలో, విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దటంలో ప్రభుత్వ పాఠశాలల పనితీరు ప్రశంసనీయంగా ఉందని నర్సాపురం కాంప్లెక్స్ నోడల్ అధికారి బెక్కంటి శ్రీనివాస రావు అన్నారు. గురువారం నాడు నరసాపురం కాంప్లెక్స్ పరిధిలోని మండల ప్రాథమిక పాఠశాల గుర్రాల బైలు, మండల ప్రాథమికోన్నత పాఠశాల లచ్చి గూడెం, మండల ప్రాథమిక పాఠశాల నాగన గుంపు,మండల ప్రాథమిక పాఠశాల పొలూరిపేట, మండల ప్రాథమిక పాఠశాల సింగవరం పాఠశాలలను ఆకస్మికంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సిఆర్పి తో కలిసి సందర్శించారు.ప్రభుత్వ పాఠశాలలో ఉండి ఇంగ్లీషులో మాట్లాడటం, ఇంగ్లీషులో చదవటం చూసి బృందం ఆనందం వ్యక్తం చేసింది.విషయాల వారిగా విద్యార్థులను వివరాలు అడిగితెలుసుకున్నారు. తెలుగు,ఆంగ్లము, గణితం అంశాలలో విద్యార్థులు స్పందించిన తీరు సంతృప్తికరంగా ఉందని అన్నారు.మధ్యాహ్న భోజన పథకం వంటశాలను సందర్శించి, వంటవారితో సంభాషించి, పలు సూచనలు అందించారు. స్కావెంజర్ తో ముచ్చటించారు. కిచెన్ గార్డెన్ నిర్వహణ నిర్వహించిన తీరును అభినందించారు. కిచెన్ గార్డెన్ నిర్వహిస్తున్న తీరు అత్యంత ఆదర్శనీయమని అన్నారు. మరిన్ని ఔషధ మొక్కలను పెంచాలని సూచించారు పాఠశాల రికార్డును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. టాయిలెట్ల నిర్వహణ, రన్నింగ్ వాటర్ పనితీరు, పాఠశాల పరిసరాల పరిశుభ్రత పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీ హెచ్. శ్రీనివాసరావు, ఎస్ శ్రీ,నివాస్ రావు,వీరన్న, జయవర్ధన్, పొదయ్య,రాంబాబు, రామకృష్ణ పాల్గొన్నారు

# డిసెంబర్ 1న జరిగే మాలల సింహగర్జన సభ విజయవంతం చేద్దాం

## హలో మాల చలో పరేడ్ గ్రౌడ్ మల్కాజిగిరి మాల సంఘ

**మల్కాజిగిరి ప్రజా తీర్పు ప్రతినిధి :-**

డిసెంబర్ 1న జరిగే మాలల సింహగర్జన సభ విజయవంతం చేయాలని మల్కాజిగిరి మాల సంఘం నేతలు తెలిపారు. గురువారం మహా బోధి ఫంక్షన్ హాల్లో మాలల సింహగర్జన విజయవంతం చేయాలని సమావేశం నిర్వహించారు. అనంతరం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ కుమార్, జితేంద్రనాథ్, ఎస్ ఆర్ ప్రసాద్, చంద్రశేఖర్, ఇందిరా ప్రియదర్శిని, సానాది శంకర్ , నాగరాజు,యాది రాఘవన్, కృష్ణమూర్తి, సుధాకర్, ప్రశాంత్ శివ తదితరులు పాల్గొన్నారు.





# మట్టి ఆరోగ్య పత్రం (ఎస్ హెచ్ సి) పథకం కింద మట్టి నమూనాలు సేకరించడానికి రైతులతో సమావేశం

**ప్రజాతీర్పు , 28 నవంబర్ 2024 , మల్యాల వార్తా**

**( రమేష్ వంగల - బ్యూరో ఇంచార్జి జగిత్యాల )**


గురువారం రోజున మల్యాల మండలం ఓబులాపూర్ గ్రామం నందు మట్టి ఆరోగ్య పత్రం (ఎస్ హెచ్ సి) పథకం కింద మట్టి నమూనాలు సేకరించడానికి రైతులతో సమావేశము ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పథకం క్రింద యాసంగి 2024 క్రింద ఓబులాపూర్, నూకపల్లి, రామన్నపేట, సర్వాపూర్, రాజారాం మరియు మ్యాడంపల్లి గ్రామాలు ఎంపిక కావడం జరిగింది. ప్రతి ఐదు ఎకరాలకు ఒక మట్టి నమూనా తీసుకోవడం జరుగుతుంది , ఈ మట్టి నమూనాను ఎం ఎస్ టి ఎల్, హైదరాబాదు ల్యాబ్ నకు పంపడం జరుగుతుంది. కావున ఆయా గ్రామాల రైతులు విధిగా వ్యవసాయ విస్తరణ అధికారికి తమ పొలం నందు మట్టి నమూనాను సేకరించడానికి సహకరించగలరని తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కే చంద్ర దీపక్ - మండల వ్యవసాయ అధికారి మరియు ఎన్ కారుణ్య కుమార్ వ్యవసాయ విస్తరణ అధికారి మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

# కొత్తగూడెంలో జరిగే దీక్ష దివాస్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి..

## తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో 2009 నవంబర్ 29 ఉద్యమ చరిత్రలో లిఖించిన రోజు..

## బిఆర్ఎస్ మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్..

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, నవంబర్ 28**



తెలంగాణ రాష్ట్ర పోరాటంలో చరిత్ర లిఖించిన రోజు 2009 నవంబర్ 29 అని ఆనాడు తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో అని నినాదంతో కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి ఉద్యమానికి ఊపిరి ఊదిన నాయకుడు కేసీఆర్ అని. అనేక పదవులను సైతం త్యాగం చేసి తెలంగాణలో ఉద్యమాన్ని తెలంగాణ ప్రజల అస్తిత్వాన్ని ఢిల్లీకి చాటి చెప్పి ఢిల్లీ ప్రభుత్వ పెద్దలు తలవంచి తెలంగాణ ఇచ్చే పరిస్థితిని తీసుకువచ్చిన గొప్ప ఉద్యమ నేత కేసిఆర్ అని అన్నారు .అట్టి రోజుని స్మరించుకుంటూ రేపు రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగే దీక్షాదివాస్ కార్యక్రమం కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని జిల్లా పార్టీ కార్యాలయం వద్ద జరుగుతుందని ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు నాయకులు తెలంగాణ ఉద్యమకారులు కేసిఆర్ అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని బిఆర్ఎస్ మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ ఒక ప్రకటన లో కోరారు.



# ఆర్యవైశ్య కార్తీక మాస వన వనబోజనాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్...!

**రాజన్న సిరిసిల్ల వేములవాడ నవంబర్ 28**
**(ప్రజాతీర్పు, ప్రతినిధి, టి.ఎన్.స్వామి):**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ ఆర్యవైశ్య సంఘం వారి కార్తీక మాస వన భోజనాల కార్యక్రమాన్ని గురువారం అగ్రహారం జోడి ఆంజనేయస్వామి దేవస్థాన ఆవరణలో నిర్వహించారు.ఈ కార్యక్రమనికి ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.. అనంతరం ఆంజనేయస్వామిస్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు..ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బుస్సా దశరథం, పట్టణాధ్యక్షులు సిద్ధంశెట్టి వేణు, గౌరవ అధ్యక్షులు కటకం జనార్దన్, కొత్త అనిల్, ప్రదాన కార్యదర్శినరాల శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు కొల్లూరి శ్రీనివాస్,దెబ్బేటి ప్రవీణ్, బూర్ల సందీప్,ఆర్యవైశ్య సంఘ సభ్యులు ఉన్నారు..



## ఓ పత్రిక విలేకరును మందలించిన కాంగ్రెస్ నాయకులు

ప్రజా తీర్పు బ్యూరో చీఫ్ సిరిసిల్ల ఎల్లారెడ్డిపేట నవంబర్ 28

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన ఓ పత్రిక విలేకరిని కాంగ్రెస్ పార్టీ నాయకులు మందలించారు. మండల కేంద్రానికి చెందిన ఓ వ్యక్తి ఓ పత్రిక విలేఖరి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా చలామణి అవుతూ మండల కేంద్రంలోని పదో వార్డులో 6 నెల కింద ధ్వంసమైన" మురికి కాలువను ఫోటో వాడుకొని గురువారం రోజు ప్రస్తుతం ధ్వంసం అయింది" అంటూ తప్పుడు వార్త రాసిందుకు సదర్ బాధితుడు సీనియర్ నాయకులకు పిర్యాదు చేయగా పిలిపించుకొని కాంగ్రెస్ పార్టీలో ఉంటావా పత్రిక విలేకరుగా కొనసాగిస్తావా ఏదో ఒకటి ఎంచుకో నీకు ఇష్టం వచ్చినట్లు వార్తలు రాస్తూ పార్టీ పరువు తీస్తే మాత్రం పార్టీ విడవచ్చు మందాలిచారు.ఆ నాయకుడు అక్కడ నుంచి జారుకున్నాడు. ఒకే వ్యక్తి పార్టీ కార్యకర్తగా పత్రిక విలేకరిగా పనిచేస్తూ ఇష్టం వచ్చిన వార్తలు రాస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ రాక్షస ఆనందం పొందుతున్నాడని పలువురు ఆరోపించారు.ం

## దీక్ష దివాస్ వేడుకలను విజయ వంతం చేయండి : సతీష్ అరోరా

**కూకట్పల్లి ,నవంబర్28 (ప్రజాతీర్పు)**




తెలంగాణ తెచ్చుడో.. కేసీఆర్ చచ్చుడో అనే నినాదంతో మొదలైన తెలంగాణ ఉద్యమం 29 నవంబర్ 2009న కెసిఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టితే 9 డిసెంబర్ 2009 రోజున తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం. కొట్లాడి సాధించిన తెలంగాణ రాష్ట్ర నాలుగు కోట్ల ప్రజల కలల కోసం తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో దేశంలోనే ప్రగతి పథంలో నిలిపి చరిత్రలో నిలిచారు అని అన్నారు. ఈ సందర్భంగా కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ఉ ద్యమకారులు, నాయకులు, కార్యకర్తలు, కలిసి మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం దుండిగల్ నందు దీక్ష దివాస్ వేడుకలను జిల్లా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నాము. కాబట్టి అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ అగ్రగామిగా పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా కోరారు




## రండి.... కదలి రండి... బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలారా.....

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, నవంబర్ 28**



29 నాడు జరుగు దీక్షా దివస్ సందర్భంగా కె టీ ఆర్ పిలుపుమేరకు వనమా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కొత్తగూడెం రైల్వే స్టేషన్ నుండి బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం వరకు బైక్ ర్యాలీ ఏర్పాటు చేయడమైనది.ఈ యొక్క బైక్ ర్యాలీకి ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మరియు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పాల్గొంటారు.కావున బి ఆర్ ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు, అనుబంధ సంఘాల నాయకులు అభిమానులు అందరూ ఉదయం 9:00 గంటల కల్లా సూపర్ బజార్ సెంటర్లోని రైల్వే స్టేషన్ కు హాజరుకావాలని వనమా వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.

# మాదక ద్రవ్యాల నిర్మూలనకై పాఠశాల విద్యార్థుల ర్యాలీ...

**(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ నవంబర్ 28)**



తానూర్ మండలంలోని భోసి ఉన్నత పాఠశాల విద్యార్థులు గురువారం మాదక ద్రవ్యాల నిర్మూలనకై ర్యాలీ నిర్వహించారు. సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. రాజశేఖర్ సహకారంతో విద్యార్థులు భోసి గ్రామంలో ని ప్రధాన వీధులలో ర్యాలీని నిర్వహించారు. యువకులు మాదక ద్రవ్యాలను ఉపయోగించి తమ జీవితాలు సర్వనాశనం చేసుకోవద్దని నినాదాలు చేశారు. అనంతరం పాఠశాలలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉత్తర తెలంగాణ ఇన్చార్జి చైర్మన్ డాక్టర్. సాప పందరి మాట్లాడుతూ యువత మత్తు పానీయాలకు బానిసలు అవుతున్నారని, తమ పైన పెట్టుకున్న తల్లిదండ్రుల ఆశలను అడియాశలు చేస్తున్నారని, పిల్లలు దూరమైతే తల్లిదండ్రులు తట్టుకోలేరని అన్నారు.మన బంగారు భవిష్యత్తు మన వాళ్లకు కానుకగా ఇవ్వాలని, సిగరెట్, గంజాయి,గుట్కా, తంబాకు, వైన్, కొకైన్, వైట్నర్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. లేనిపోని వ్యసనాలకు ఆసక్తి చూపి ఆత్మహత్యలకు కారకులవుతున్నారని, తల్లిదండ్రులకు కడుపుకోత మిగులుచుతున్నారని మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన భైంసా మండలంలోని మాటేగాం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ లక్ష్మణరావు పటేల్ మాట్లాడుతూ నేటి బాలలే-రేపటి పౌరులని అనవసరమైన వ్యసనాలకు లోనై కుటుంబాల అస్తవ్యస్తం చేస్తున్నారని,వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు, మత్తు పానీయాలతో నేడు గమ్మత్తులా ఉన్నప్పటికీ, జీవితం అంధకారంగా మిగులుతుందని, అన్నారు మాదకద్రవ్యాలు మత్తు పానీయాల సేవించడంతో జరిగే అనర్థాలను తన కవిత్వం ద్వారా విద్యార్థులకు తెలియజేశారు. అదేవిధంగా సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ముథోల్ నియోజకవర్గ వైస్ చైర్మన్ వాల్కోడ్ పెంటాజీ తన మ్యాజిక్ అండ్ మ్యూజిక్ రూపంలో పిల్లలు ఎలా మానసికంగా శారీరకంగా అభివృద్ధి చెందుతారో తెలియజేస్తూ విద్యార్థులను రంజింప చేశారు.సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మాదకద్రవేల నిర్మూలన పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ జె డబ్ల్యూ హెచ్ ఆర్ సి జిల్లా ఇన్చార్జి దత్తు సింగ్, పాఠశాల ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## 'కళాయాత్ర'లో పల్లె పల్లెకు ప్రజాపాలన

**పటాన్చెరు ప్రజా తీర్పు ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ శ్రీ రేవంత్ రెడ్డి ప్రజాపాలన ప్రగతిని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి శ్రీ ఏడుకొండలు పర్యవేక్షణలో జరుగుతున్న సంగారెడ్డి జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల కళాయాత్రలో భాగంగా ప్రజా పాలనకు ఏడాది కావస్తున్న శుభ సందర్భంలో "ప్రజా విజయోత్సవాలు" జిల్లాలోని పలు గ్రామాల్లో నిర్వహిస్తున్నారు. ఈరోజు జిన్నారం మండలంలోని వావిలాల, మంగంపేట గ్రామాలతో పాటు జిన్నారం మండల కేంద్రంలో పెద్ద ఎత్తున కళాయాత్ర నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు తమ 'ఆట – పాట – మాట' ద్వారా ప్రజలకు వివరించారు. సిఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టినటువంటి ఆరు గ్యారంటీల అమలు యొక్క అభివృద్ధి పథాన్ని వివరించడం జరిగింది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్ సౌకర్యం, ఐదు వందలకే గ్యాస్ సిలిండర్, రైతులకు రుణమాఫీ, యువ వికాసం, ఉద్యోగ నియామకాలు, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పది లక్షలకు పెంపు, మహిళలకు వడ్డీలేని రుణాలు, స్కిల్ యూనివర్సిటీ వంటి తదితర పథకాలకు సంబంధించి పాటలు ఆలపిం చారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేసిందని వివరించారు. కళాకారుల ఆటపాటలు ప్రజల్ని ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ కళాయాత్రలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఆయిదాల సునీల్, డి రమేష్, ఎన్ దుర్గేష్, ఎస్ మల్లేష్, పి సంధ్య, ఈ వినేష్, బి నవీన్ మరియు జి శంకర్ పాల్గొని కళా ప్రదర్శన నిర్వహించారుఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతి నిధులు మరియు ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.




## నిరుద్యోగ యువతీ యువకులకు జాబ్ మేళా

### సద్వినియోగపరచుకొండి జిల్లా ఉపాధి కల్పన అధికారి కొండపల్లి శ్రీరామ్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, నవంబర్ 28**

భద్రాద్రికొత్తగూడెం జిల్లా లోని నిరుద్యోగ యువతీ యువకులకు కిమ్స్ ఫౌండేషన్ రీసెర్చ్ సెంటర్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నైపుణ్య అభివృద్ధి శిక్షణ ఉద్యోగ అవకాశాలను కల్పించడానికి 3 నెలలు ఉచిత ట్రైనింగ్ ఇవ్వబడును. జిల్లా ఉపాది కల్పనా శాఖా ఆద్వర్యంలో 30 నవంబర్ 2024 అనగ శనివారం నాడు జాబ్ మేళ చుంచుపల్లి మండలం పరిషత్ డెవలప్మెంట్ కార్యాలయం బాబు క్యాంప్ నియర్ రామాలయం ఎదురు బాబు క్యాంప్ కొత్తగూడెం నందు నిర్వహించబడుతుంది. కావున ఈ సదావకాశాన్ని 18 నుండి 29 సంవత్సరముల గల నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధికల్పనశాఖాదికారి కొండపల్లి శ్రీరామ్ తెలియచేసినరు. ఈ శిక్షణ పూర్తి ఉచితము ఉచిత హాస్టల్ వసతి కూడా కలదు. 18 సంవత్సరాల నుండి 29 సంవత్సరముల కలవారికి పదవ తరగతి ఇంటర్ పాసైన ఫెయిల్ అయిన వారు అర్హులు కావున అభ్యర్థులు ఉదయం 10.00 గంటల నుంచే ఇంటర్వ్యూ కొరకు సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో వచ్చి తమ పేరు నమెదు చేసుకోగలరని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధిఅధికారి కొండపల్లి శ్రీరామ్ ఒక ప్రకటనలో తెలియజేసినారు.



FOUNDATION AND RESEARCH CENTER HYDERABAD,

30/11/2024 , MANDAL PARIS

DEVELOPMENT OFFICE,MPDO, OPP. RAMALYAM TEMPLE, BABU C

18 29

| S. No | Company Name | Post | Qualification | Age |
|---|---|---|---|---|
| 1 | KIMS FOUNDATION AND RESEARCH CENTER HYDERABAD. | General duty Assistant | SSC, Inter ( pass / Fail) | 18 to 29(Years) |
| | | Hospital billing Executive | Any Graduation ( pass / Fail ) | |

# వనభోజనాలను విజయవంతం చేసిన సిద్ధం శెట్టి వేణు...!

### ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్పు వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్.

**రాజన్న సిరిసిల్ల వేములవాడ నవంబర్ 28 (ప్రజాతీర్పు, ప్రతినిధి, టీ.ఎన్.స్వామి):**




రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ నూతన అధ్యక్షులు సిద్ధం శెట్టి వేణు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక మాస వనభోజనాలను ఆర్యవైశ్యులందరూ కలిసి అగ్రహారం జోడి ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో గురువారం రోజున నిర్వహించడం జరిగింది మహిళా మణులచే పారాయణ కార్యక్రమాన్ని మొదలుపెట్టి కార్తీకమాస సంకీర్తనలతో ముగించి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు వేములవాడ పట్టణ నూతన ఆర్యవైశ్య అధ్యక్షులు సిద్ధంశెట్టి వేణు మాట్లాడుతూ.. ప్రతి కార్తీక మాసం లో జరిపే వనభోజనాలను ఈ సంవత్సరం నా చేతుల మీదుగా కార్తీక మాస వనభోజనాలను జరిపించడం నాకు చాలా ఆనందంగా ఉంది అంటూ ఆర్యవైశ్యులు అందరూ కుటుంబ సమేతంగా ఊరంతా కలిసి ఆంజనేయస్వామి ఆలయం ఆవరణలో కలుసుకున్నందుకు చాలా ఆనందంగా ఉంది అలాగే మనలో చైతన్యం రావాలి అంటే మనందరం కలిసికట్టుగా ఉంటేనే ఏ పని అయినా సాధిస్తాం అని మాట్లాడారు. ఇట్టి కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుస్సా. దశరథం, వేములవాడ పట్టణ అధ్యక్షులు సిద్ధంశెట్టి. శెట్టి వేణు,గౌరవ అధ్యక్షులు. కటకం జనార్ధన్, నగుబోతు రవీందర్, చేపూరి రవీందర్, కటకం నాగరాజు ప్రధాన కార్యదర్శులు.. నరాల శ్రీనివాస్, కటకం శ్రీనివాస్. కోశాధికారి. కట్కూరి సంతోష్, అదనపు కోశాధికారి గుండా అశోక్, వర్కింగ్ ప్రెసిడెంట్ లు. మద్ది సత్యనారాయణ. కొత్త అనిల్, ఉపాధ్యక్షులు. డాక్టర్ వెంకన్న, ఉప్పులంచ సత్యనారాయణ. అడిషనల్ సెక్రెటరీ. కొమ్మ నటరాజ్, చేపూరి నాగరాజు. ఆర్గనైజింగ్ సెక్రటరీస్. దెబ్బటి ప్రవీణ్, పైడా కృష్ణమోహన్.మరియు ఆర్యవైశ్య పుర ప్రముఖులు పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

# ఈ నెలాఖరు వరకు ఇంటింటి సర్వే వివరాలు ఆన్లైన్‌లో నమోదు పూర్తి....!

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ నవంబర్ 28)

అన్ని వర్గాల ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితుల విశ్లేషణ కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సర్వే వివరాలను ఆన్లైన్ లో నిక్షిప్తం చేయడం జరుగుతోందని, ఈ నెలాఖరు వరకు ఆన్లైన్ నమోదు ప్రక్రియ పూర్తి చేస్తామని కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో కొనసాగుతున్న ఆన్లైన్ నమోదు ప్రక్రియను గురువారం సాయంత్రం కలెక్టర్ పరిశీలించారు. డేటా ఎంట్రీ ఆపరేటర్లు ఆన్లైన్లో వివరాలు నమోదు చేస్తున్న విధానాన్ని కలెక్టర్ పరిశీలించి, వారికి పలు సూచనలు చేశారు. సమాచార గోప్యతను పాటించాలని, ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా ఇంటింటి సర్వే వివరాలను ఒక్కో కుటుంబం వారీగా జాగ్రత్తగా ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. వివరాల నమోదులో ఏవైనా ఇబ్బందులు ఏర్పడితే అధికారుల దృష్టికి తేవాలని, సకాలంలో ఆన్లైన్ నమోదు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,



జిల్లాలో ఇంటింటి సర్వే సందర్భంగా సేకరించిన సమాచారాన్ని ఆన్లైన్ లో వేగవంతంగా నమోదు చేయిస్తున్నామని, అన్ని మున్సిపాలిటీలు, మండలాలలో ఆన్లైన్లో వివరాల నమోదు జరుగుతోందని, ఈ నెలాఖరు డేటా ఎంట్రీని పూర్తి చేస్తామని తెలిపారు. తప్పిదాలకు తావులేకుండా అధికారుల పర్యవేక్షణలో, ఎన్యూమరేటర్ల సమక్షంలో ఆపరేటర్లచే వివరాలు ఆన్లైన్ లో నమోదు చేయిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఓ జీవరత్నం,ఎంపీడీవో గజానంద్, ఎన్యుమరెటర్లు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.





## ముఖ్యమంత్రిగా హేమంత్‌సొరెన్ ప్రమాణం

రాంచీ : జార?ండ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా హేమంత్ సొరెన్ ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్ర గవర్నర్ సంతోశ్ కుమార్ గంగ్వార్ ఆయన చేత ప్రమాణం చేయించారు. ముఖ్యమంత్రిగా నాలుగోసారి హేమంత్ బాధ్యతలు చేపట్టారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని గురువారం సాయంత్రం నాలుగు గంటలకు రాష్ట్ర రాజధాని రాంచీలోని మొరాబాదీ మైదానంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతపక్షనేత రాహుల్ గాంధీ, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, సమాజ్‌వాదీ పార్టీ(ఎస్‌పి) చీఫ్ అఖిలేశ్ యాదవ్, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్, ఆయన భార్య సునీత కేజ్రీవాల్, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్, కర్నాటక ఉప ముఖ్యమంత్రి డి.కె శివకుమార్, ఆర్‌జెడి నాయకులు తేజస్వీ యాదవ్ సహా పలువురు ఇండియా బ్లాక్ నేతలు హాజరయ్యారు. జార?ండ్‌లో వరుసగా రెండో సారి సీఎంగా గెలిచి, బాధ్యతలు చేపట్టిన ఏకైక ముఖ్యమంత్రి హేమంత్ సొరెన్ కావటం గమనార్హం. 2013లో తొలిసారి ముఖ్యమంత్రిగా హేమంత్ బాధ్యతలు స్వీకరించారు. 'ఐకమత్యమే మన ఆయుధం. ఇందులో ఎలాంటి సందేహమూ లేదు. మనల్ని ఎవరూ విభజించలేరు. మౌనంగా ఉంచలేరు. వారు(బిజెపి) మనల్ని వెనక్కి లాగితే, మనం ముందుకు వెళ్తాం. వారు మనల్ని మౌనంగా ఉంచే ప్రయత్నం చేస్తే, మన తిరుగుబాటు స్వరం మరింత పెద్దదవుతుంది. ఎందుకంటే, మనం జార?ండ్‌వాసులం. జార?ండ్‌వాసులు తలవంచరు" అని ప్రమాణస్వీకారోత్సవానికి ముందు ఎక్స్ వేదికగా ఆయన బీజేపీని విమర్శించారు.

## తిరిగి దక్షిణ లెబనాన్‌కు పయనమైన స్థానికులు

బీరుట్ : ఇజ్రాయిల్, హిజ్బుల్లా కాల్పుల విరమణ ఒప్పందం తర్వాత, వేలాది మంది గురువారం దక్షిణ లెబనాన్‌కు తిరిగి పయనమయ్యారు. భారీగా కార్లు, వ్యాన్‌లు టైర్ నగరం మీదుగా పయనిస్తున్న దృశ్యాలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. ఇజ్రాయిల్ దాడులతో వేలాది మంది లెబనాన్‌ను విడిచి సురక్షిత ప్రాంతాలకు పారిపోయిన సంగత తెలిసిందే. రెండు నెలల అనంతరం ఓ తండ్రి, కుమార్తెలు తిరిగి కలుసుకున్న దృశ్యాలను జాతీయ మీడియా విడుదల చేసింది. ఈ సందర్భంగా కాల్పుల విరమణను స్వాగతిస్తున్నట్లు ప్రకటించింది. కాల్పుల విరమణతో పలువురు తిరిగి తమ కుటుంబ సభ్యులను కలుసుకుంటున్నారని పేర్కొంది. స్థానిక కాలమానం ప్రకారం సాయంత్రం 5.00 గంటల నుండి 7.00 గంటల వరకు లిటాని నదికి దక్షిణంగా లెబనాన్ నివాసితులను వెళ్లవద్దని ఇజ్రాయిల్ సైన్యానికి చెందిన అరబిక్ ప్రతినిధి హెచ్చరించారు. ఇజ్రాయిల్ దళాలు ఇప్పటికి అక్కడ ఉన్నాయని అన్నారు. కాల్పుల విరమణ ఒప్పందం ప్రకారం.. లిటానికి దక్షిణంగా లెబనాన్ సైన్యం అదనపు దళాలను మోహరించడం ప్రారంభించిందని చెప్పారు. కాల్పుల విరమణ ఒప్పందాన్ని భారత్ స్వాగతించింది. చర్చలు, దౌత్యం ద్వారా ఇరు దేశాల మధ్య సమస్యను పరిష్కరించడానికి తాము మద్దతిస్తామని తెలిపింది. ఇజ్రాయిల్, హిజ్బుల్లా మధ్య కాల్పుల విరమణ ఒప్పందం బుధవారం తెల్లవారుజాము నుండి అమల్లోకి వచ్చింది. అమెరికా, ఫ్రాన్స్ మధ్యవర్తిత్వంతో కుదిరిన ఈ ఒప్పందాన్ని ఇరుపక్షాలు ఆమోదించాయి.

## శ్రీలంకలో భారీ వర్షాలు

కొలంబో: భారీ వర్షాల కారణంగా శ్రీలంకలో ఇద్దరు చిన్నారులు సహా నలుగురు మృతి చెందారు. చాలా మంది గల్లంతయ్యారు. నైరుతి బంగాళాఖాతంలో కురుస్తున్న భారీ వర్షాలు శ్రీలంకలో 2.30 లక్షల మందికి పైగా ప్రభావితమయ్యాయి. 24 గంటల్లో 75 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. శ్రీలంక తీరంలో తుపాను వచ్చే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. గాయపడిన వారిని రక్షించేందుకు, బాధితులకు ఆహారం, ఇతర నిత్యావసర వస్తువులను అందించేందుకు సైన్యం, నౌకాదళం సిద్ధంగా ఉన్నాయని అధికారిక వర్గాలు తెలిపాయి. 104 సహాయ కేంద్రాల్లో 3,102 కుటుంబాలకు చెందిన 10,000 మందికి పైగా వసతి కల్పించినట్లు విపత్తు నిర్వహణ కేంద్రం తెలిపింది. వర్షం ఇలాగే కొనసాగితే కొండచరియలు విరిగిపడే అవకాశం ఉందని నేషనల్ బిల్డింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఎన్‌బిఆర్‌ఐ) తెలిపింది. వర్షం కారణంగా కొండ ప్రాంతాల్లో రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి.వర్షాల కారణంగా బుధవారం ఉదయం కొలంబో వెళ్లాల్సిన ఆరు విమానాలను దారి మళ్లించారు. బండారునాయకే అంతర్జాతీయ విమానాశ్రయం (బీఐఏ)కి చేరుకోవాల్సిన ఆరు విమానాలను దారి మళ్లించారు. టోక్యో నుండి శ్రీలంక ఎయిర్‌లైన్స్, మాలె నుండి ఎమిరేట్స్, చెన్నై నుండి కొలంబోకు ఇండిగో నుండి తిరువనంతపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి మరియు ఎయిర్ అరేబియా షార్జా నుండి కోజికోడ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి మళ్లించబడ్డాయి. మాలే నుంచి శ్రీలంక ఎయిర్‌లైన్స్ విమానాన్ని, అబుదాబి నుంచి కొలంబో వెళ్లాల్సిన ఎతిహాద్ ఎయిర్‌వేస్ విమానాన్ని మట్టాల అంతర్జాతీయ విమానాశ్రయానికి మళ్లించినట్లు తెలిపింది.

## మధ్యప్రదేశ్‌లో కుల దురహంకార హత్య

భోపాల్ : స్వాతంత్ర్యం సాధించి 75 సంవత్సరాలు దాటినా దేశంలో కుల వివక్ష అంతం కాలేదు. ఏదో ఒక రూపంలో అది కోరలు చాపుతూనే ఉంది. తాజాగా మధ్యప్రదేశ్‌లో షెడ్యూల్డ్ కులాలకు చెందిన ఓ యువకుడు పెత్తందార్ల కుల దురహంకారానికి బలయ్యాడు. బోరు బావి నుంచి నీరు తీసుకోవడమే ఆ దళిత యువకుడు చేసిన నేరం. గ్రామ సర్పంచ్, అతని భార్య సహా ఐదుగురు వ్యక్తులు ఆ యువకుడిపై దాడి చేసి కొట్టి చంపారు. మధ్యప్రదేశ్‌లోని శివపురి జిల్లా ఇందర్‌గర్ గ్రామంలో ఈ దారుణం చోటుచేసుకుంది. గ్వాలియర్ జిల్లాకు చెందిన దళిత యువకుడు నరద్ జాతవ్ మంగళవారం గ్రామంలోని తన బంధువు పొలానికి బోరు బావి నుండి నీరు పెడుతున్నాడు. ఆ సమయంలో గ్రామ సర్పంచ్ పదమ్ సింగ్ ధాకడ్, అతని భార్య దఖా బారు, మరో ముగ్గురు సహాయకులు అతనిపై దాడి చేశారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాలలో వైరల్ అయింది. జాతవ్‌పై కర్రలు, రబ్బరు పైపులతో దుండగులు విచక్షణారహితంగా దాడి చేయడం ఆ వీడియోలో కన్పించింది. బోరు బావి విషయంలో ఓబీసీలైన ధాకడ్ కులానికి, ఎస్సీ జాతవ్ కులానికి మధ్య వివాదం నడుస్తోందని పోలీసులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి ఎనిమిది మంది నిందితులపై హత్య కేసు, ఎస్సీ-ఎస్టీ వేధింపుల నిరోధక చట్టం కింద అభియోగాలు నమోదు చేశారు. గ్రామ సర్పంచ్ సహా నలుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. కాగా నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని యూరప్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ ఆదేశాలు జారీ చేశారు. హతుడి కుటుంబానికి ముఖ్యమంత్రి విచక్షణ నిధి నుండి నాలుగు లక్షల రూపాయలు అందించాలని కూడా ఆయన ఆదేశించారు.



## ఇల్లందు దళ కమాండర్ పూనెం రమేష్ ను వెంటనే కోర్టులో హాజరు పరచాలి.

### ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, నవంబర్ 28

సిపిఐ( ఎంఎల్) న్యూడెమోక్రసీ ఇల్లందు మండల దళ కమాండర్ పూనెం రమేష్ బాబు యలియస్ రమేష్ ఎల్లాపురం గ్రామం లో ఆరోగ్యం బాగాలేక విశ్రాంతి తీసుకుంటున్న రమేష్ ను ఇల్లందు పోలీసులు అరెస్ట్ చేశారు. తనకు ఎలాంటి ప్రాణహాని తలపెట్టకుండా కోర్టులో హాజరు పరచాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య. ఇల్లందు మాజీ జెడ్పిటిసి చంద్ర అరుణ సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా) రాష్ట్ర నాయకులు నాయిని రాజు లు డిమాండ్ చేశారు. ఇల్లందు పోలీసులు అరెస్టు చేసిన పూనెం రమేష్ అరెస్టును బహిర్గత పరచాలని వారు డిమాండ్ చేశారు. ఈ అరెస్టును సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్( ప్రజా పందా) జిల్లా నాయకులు ఈ సం శంకర్, మాచర్ల సత్యం, ఆర్ఎస్పి బోస్, బుర్ర వెంకన్న, వై సావిత్రి , పూనెం కుమార్, పి డి ఎస్ యు నాయకులు కాంపాటి పృధ్వి, పి వై ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాంకుడోత్ అజయ్ తదితరులు ఖండించారు. అరెస్టు చేసిన పూనెం రమేష్ ను కోర్ట్ లో హాజరు పరచాలని డిమాండ్ చేశారు.


## రాజ్యాంగాన్ని చేబూని ఎంపిగా ప్రియాంక ప్రమాణం

న్యూఢిల్లీ : లోక్‌సభ ఎంపిగా ప్రియాంక గాంధీ ప్రమాణ స్వీకారం చేశారు. గురువారం ఉదయం లోక్‌సభ సమావేశం కాగానే ఆమె చేత లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ప్రమాణ స్వీకారం చేయించారు. గురువారం తొలుత తల్లి సోనియా గాంధీ, సోదరుడు రాహుల్ గాంధీతో కలిసి ప్రియాంక పార్లమెంట్‌కు చేరుకున్నారు. లోక్‌సభలోకి ప్రవేశించిన తరువాత లోక్‌సభ సెక్రటరీ జనరల్ ప్రియాంక గాంధీ పేరు పిలవగానే ఆమె చేతిలో రాజ్యాంగ పుస్తకాన్ని పట్టుకొని స్పీకర్ పోడియం వద్దకు వెళ్లారు. రాజ్యాంగ ప్రతిని చూపిస్తూ ప్రమాణ స్వీకారం చేశారు. తొలిసారి లోక్‌సభలో అడుగుపెట్టడం తకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి సోనియా, రాహుల్‌తోపాటు ప్రియాంక పిల్లలు రైహాన్ వాద్రా, మిరయా వాద్రా కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా తన తల్లికి శు భాకాంక్షలు తెలిపారు. కేరళలోని వాయనాడ్ నుంచి కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ ఎంపిగా గెలుపొందారు. ప్రియాంకతో పాటు నాందేడ్ ఎంపిగా గెలుపొందిన రవీంద్ర వసంతరావు చవాన్ కూడా గురువారం ప్రమాణ స్వీకారం చేశారు.

# ట్రంప్ హెచ్చరికల వల్ల అమెరికాకూ నష్టమే

## 4 లక్షల ఉద్యోగాలకు కోత పడుతుందని మెక్సికో హెచ్చరిక

మెక్సికో సిటీ : తాను అధికారంలోకి వచ్చిన వెంటనే టారిఫ్‌లను భారీగా పెంచుతామని ట్రంప్ హెచ్చరించిన నేపథ్యంలో మెక్సికో కూడా దీటుగానే స్పందించింది. అమెరికా టారిఫ్‌లు పెరిగితే మెక్సికో కూడా టారిఫ్‌లను పెంచుతుందని మెక్సికో అధ్యక్షులు క్లాడియా షబ్నమ్ చెప్పారు. బుధవారం ఒక పత్రికా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ట్రంప్ వ్యాఖ్యలతో ప్రాంతీ%య% వాణిజ్య యుద్ధం ఆరంభమైందని ఆర్థిక శాఖ మంత్రి మార్సెలో ఎబ్రార్డ్ హెచ్చరించారు. దీనివల్ల పెద్ద సంఖ్యలో అమెరికన్ కార్మికులు నష్టపోతారని, అమెరికాలో దాదాపు 4లక్షల ఉద్యోగాలను మూల్యంగా చెల్లించాల్సి వస్తుందని అన్నారు. మెక్సికోలో అమెరికా కార్ల తయారీ ప్లాంట్ల నుండి అందిన గణాంకాలపై చేసిన అధ్యయనం వివరాలను ఈ సందర్భంగా వివరించారు. కేవలం కార్మికులే కాదని, అమెరికా వినియోగదారులు కూడా దీనివల్ల ప్రభావితమవుతారని హెచ్చరించారు. అమెరికాలో బాగా ప్రజాదరణలో వుండే ట్రక్కులు మెక్సికోలో తయారవుతాయని చెప్పారు. ట్రంప్ టారిఫ్‌లను పెంచితే ఒక్కో కొత్త వాహనానికి 3వేల డాలర్లు అదనంగా ఖర్చవుతుందన్నారు. ఇటువంటి బెదిరింపులన్నీ ఆమోదయోగ్యం కానివని షబ్నమ్ వ్యాఖ్యానించారు. ట్రంప్‌తో తాను ఫోన్‌లో మాట్లాడానని ఆమె సోషల్‌మీడియాలో పోస్టు పెట్టారు. అమెరికా-మెక్సికో సరిహద్దు పొడవునా జరిగే వలసలపై చర్చించినట్లు చెప్పారు. ట్రంప్ భయాందోళనలను పోగొట్టేందుకు తాను ప్రయత్నించానని ఆమె తెలిపారు.





# అదే ప్రతిష్టంభన..!

## అదానీ ముడుపులపై పార్లమెంట్ కుదుపు ప్రధాని మోడీ నోరు విప్పాలి ప్రతిపక్షాల డిమాండ్

న్యూఢిల్లీ : అదానీ ముడుపుల వ్యవహారం పార్లమెంట్ శీతాకాల సమావేశాలను కుదిపేస్తోంది. అమెరికాలో అదానీ సంస్థపై నమోదైన కేసు, ఈ సంస్థపై వచ్చిన లంచం ఆరోపణలపై చర్చకు ప్రతిపక్ష సభ్యులు పట్టుపట్టారు. కానీ ప్రభుత్వం చర్చకు అంగీకరించకపోవడంతో గత రెండు రోజులుగా ఉభయసభల్లో తుడిచిపెట్టుకుపోయి. గురువారం మూడో రోజు కూడా పార్లమెంట్ ఉభయ సభల్లో అదే పరిస్థితి నెలకొంది. గురువారం ఉదయం 11 గంటలకు ఉభయసభలు ప్రారంభమయ్యాయి. లోక్‌సభప్రారంభం కాగానే ఇటీవలే జరిగిన ఉప ఎన్నికల్లో గెలుపొందిన సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం సభా కార్యకలాపాల్లో భాగంగా ప్రశ్నోత్తరాలు నిర్వహించేందుకు స్పీకర్ ఓం బిర్లా ప్రయత్నించారు. దీంతో వెంటనే ప్రతిపక్ష పార్టీల సభ్యులు తమ స్థానాల్లో లేచి నినాదాలు ఇచ్చుకుంటూ వెల్‌లోకి దూసుకెళ్లారు. అదానీ వ్యవహారంపై చర్చ జరపాలని, ఈ అంశంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి)తో విచారణ జరపాలని, ప్రధాని మోడీ నోరు విప్పాలని, ప్రభుత్వం వైఖరి తెలపాలని డిమాండ్ చేశారు. దీంతో సభలో గందరగోళం నెలకొంది. వెంటనే సభను లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేశారు. మధ్యాహ్నం 12 గంటలకు సభ పున్నప్రారంభమైన తరువాత కూడా ఎటువంటి మార్పు రాలేదు. దీంతో లోక్‌సభను నేటీ (శుక్రవారం)కి వాయిదా పడింది. మరోవైపు రాజ్యసభలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. అమెరికాలో అదానీ సంస్థపై కేసుకు సంబంధించి చర్చ చేపట్టాలని కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు డిమాండ్ చేయడంతో సభ గందరగోళం నెలకొంది. చైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ సభను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు. మధ్యాహ్నం 12 గంటలకు సభలు పున్నప్రారంభమైన తర్వాత కూడా సభలో ఎటువంటి మార్పు రాలేదు. దీంతో సభను నేటికి వాయిదా వేశారు.

# ఛాంపియన్స్ ట్రోఫీకి హైబ్రిడ్ మోడల్‌ను ఆమోదించం : పాకిస్థాన్ క్రికెట్ బోర్డు

పాకిస్థాన్‌లో జరగబోయే ఛాంపియన్స్ ట్రోఫీపై వివాదం రాజుకుంటూనే ఉన్నది. ఆ టోర్నీ కోసం హైబ్రిడ్ మోడల్‌ను వినియోగిస్తే, దాన్ని ఆమోదించబోమని ఇవాళ పాకిస్థాన్ క్రికెట్ బోర్డు తేల్చి చెప్పింది. అంతర్జాతీయ క్రికెట్ మండలికి ఈ విషయాన్ని చేరవేసింది. శుక్రవారం జరిగే ఐసీసీ బోర్డు వర్చువల్ మీటింగ్‌లో ఈ అంశమే కీలకం కానున్నది. పాకిస్థాన్‌లో ఆడేందుకు భారత్ విముఖంగా ఉన్న నేపథ్యంలో.. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు హైబ్రిడ్ మోడల్‌ను వ్యతిరేకిస్తున్నది. తటస్థ వేదికపై భారత్‌తో తలపడేందుకు పాకిస్థాన్ ఇష్టంగా లేదు. దీంతో ఆ టోర్నీ జరుగుతుందా లేదా అన్న సందిగ్ధత ఏర్పడింది. హైబ్రిడ్ మోడల్‌ను ఆమోదించడం అంటే, ఇండియాకు ప్రిఫరెన్స్ ఇచ్చినట్లే అవుతుందని పాకిస్థాన్ బోర్డు వాదిస్తున్నది. ఒకవేళ హైబ్రిడ్ మోడల్‌కు అవకాశం ఇస్తే, అప్పుడు భవిష్యత్తులో ఐసీసీ అన్ని హైబ్రిడ్ మోడల్‌లో మ్యాచ్‌లు నిర్వహించే అవకాశాలు ఉన్నట్లు పాకిస్థాన్ అనుమానం వ్యక్తం చేసింది. 2031లో భారత్, బంగ్లాదేశ్ కలిసి వన్డే వరల్డ్‌కప్ నిర్వహించే వరకు ఆ దేశానికి వెళ్లే



పరిస్థితి ఉండదని పాక్ బోర్డు తెలిపింది. పాకిస్థాన్‌లో ఆడకూడదన్న విషయంపై భారత ప్రభుత్వం బీసీసీఐకి ఏదైనా లేఖ సమర్పించిందా అని కూడా పీసీబీ అడిగింది. ఐసీసీ ఆదాయ మార్గాల్లో బీసీసీఐ పాత్రను విస్మరించలేమని, కానీ ఇటీవల భారత్‌తో ఆడిన మ్యాచ్‌ల ద్వారా ఆదాయాన్ని ఆర్జించినట్లు పాకిస్థాన్ బోర్డు తెలిపింది.



## మెరిసిన భారత షట్లర్లు

### పోరాడి గెలిచిన సింధు

సయ్యద్ మోడీ ఇంటర్నేషనల్ సూపర్ 300 బ్యాడ్మింటన్ టోర్నీ రెండో రౌండ్‌లో భారత షట్లర్లు మెరిశారు. గురువారం జరిగిన మహిళల సింగిల్స్‌లో పీవీ సింధు, ఉన్నతి హుడా, తస్నిమ్ మిర్, శ్రీయాన్షి.. పురుషుల సింగిల్స్‌లో లక్ష్యసేన్, అయూశ్, లువాంగ్, రజావత్, రిత్విక్ ఈ టోర్నీ క్వార్టర్స్‌కు దూసుకెళ్లారు. మహిళల సింగిల్స్‌లో 18వ ర్యాంకర్ సింధు 21-10, 12-21, 21-15తో భారత్‌కే చెందిన ఇరా శర్మపై పోరాడి గెలిచింది. మరో పోరులో 17 ఏండ్ల యువ సంచలనం ఉన్నతి 21-18, 22-20తో చోయికీవాంగ్ ను ఓడించింది. మాళవిక బన్సోద్, అనుపమ పోరాటం ప్రిక్వార్టర్స్‌లోనే ముగిసింది. పురుషుల సింగిల్స్‌లో లక్ష్యసేన్ 21-14, 21-13తో డానిల్‌పై అలవోకగా గెలిచాడు. రజావత్ 21-15, 21-8తో లి డుక్ ఫట్‌పై గెలిచాడు. మహిళల డబుల్స్‌లో త్రిసా జాలీ %-% గాయత్రి గోపీచంద్ ద్వయం 21-13, 21-10తో అశ్విని-శిఖాను ఓడించింది. మిక్స్‌డ్ డబుల్స్‌లో సుమిత్‌రెడ్డి-సిక్కిరెడ్డి జంట.. 18-21, 12-21తో లూ బింగ్ %-% హెూ లొ చేతిలో పరాభవం పాలైంది.

## లంక 42 ఆలౌట్



స్వదేశంలో శ్రీలంకతో జరుగుతున్న తొలి టెస్టులో దక్షిణాఫ్రికా పేసర్ మార్కొ జాన్సెన్ (7/13) బెంబేలెత్తించడంతో లంకేయులు విలవిల్లాడారు. జాన్సెన్‌తో పాటు గెరాల్డ్ కొయెట్జీ (2/18) ధాటికి తొలి ఇన్నింగ్స్‌లో లంక 13.5 ఓవర్లలో 42 పరుగులకే ఆలౌట్ అయింది. టెస్టులలో ఇది వారికి అత్యల్ప స్కోరు (అంతకుముందు పాక్‌పై 71). జాన్సెన్ 6.5 ఓవర్లు మాత్రమే బౌలింగ్ చేసి 13 పరుగులే ఇవ్వగా ఓ మెయిడిన్‌తో పాటు 7 వికెట్లు తీసి లంకను కోలుకోలేని దెబ్బ కొట్టాడు. టెస్టులలో అతడికిదే అత్యుత్తమ ప్రదర్శన. జాన్సెన్ ధాటికి శ్రీలంక బ్యాటర్లలో ఏకంగా ఐదుగురు డకౌట్ అవగా మరో నలుగురు సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. కమిందు మెండిస్ (13), లాహిరు కుమార (10) మాత్రమే రెండంకెల స్కోరు చేశారు. తొలి ఇన్నింగ్స్‌లో సఫారీలకు 149 పరుగుల ఆధిక్యం దక్కగా రెండో ఇన్నింగ్స్‌లో 40 ఓవర్లలో 130/3 పరుగులు చేశారు.

## ఆస్ట్రేలియన్లనూ అలరిస్తాం: రోహిత్‌శర్మ



భారత్, ఆస్ట్రేలియా మధ్య ద్వైపాక్షిక సంబంధాలతో పాటు క్రికెట్ పట్ల అమితమైన ప్రేమ ఉందని టీమ్‌ఇండియా కెప్టెన్ రోహిత్‌శర్మ పేర్కొన్నాడు. ప్రైమ్ మినిస్టర్ లెవన్‌తో మ్యాచ్ కోసం కాన్‌బెర్రాకు చేరుకున్న భారత క్రికెట్ జట్టు గురువారం ఆస్ట్రేలియా ప్రధానమంత్రి అంథోనీ అల్బనీస్ ఇచ్చిన ప్రత్యేక విందుకు హాజరైంది. ఈ సందర్భంగా కెప్టెన్ రోహిత్‌శర్మ..టీమ్‌ఇండియా క్రికెటర్లను ఒక్కొక్కరిగా ప్రధానికి పరిచయం చేశాడు. ఆసీస్‌తో జరిగిన తొలి టెస్టులో అద్భుతంగా రాణించిన విరాట్‌కోహ్లీ, జస్‌ప్రీత్ బుమ్రాను అల్బనీస్ అభినందించారు. పార్లమెంట్‌ను ఉద్దేశించి కెప్టెన్ రోహిత్ మాట్లాడుతూ 'భారత్, ఆస్ట్రేలియా మధ్య ఎన్నో ఏండ్లుగా ద్వైపాక్షిక సంబంధాలు కొనసాగుతున్నాయి. క్రికెట్ అంటే ఇరు దేశాల వాసులకు ఎంతో అభిమానం. ఆసీస్‌లో సవాళ్లకు ఎదురొడ్డుతూ రాణించడం భారత ప్లేయర్లు ఇష్టపడుతారు. రెండు దేశాల అభిమానుల అలరించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం' అని అన్నాడు.

## స్వియాటెక్‌పై ఒక నెల నిషేధం



నిషేధిత ఉత్ప్రేరకాలు వాడినందుకు గాను ఐదుసార్లు గ్రాండ్‌స్లామ్ చాంపియన్, ప్రపంచ నంబర్‌వన్ ఇగా స్వియాటెక్‌పై ఒక నెల నిషేధం పడింది. ఈ మేరకు ఇంటర్నేషనల్ టెన్నిస్ ఇంటిగ్రిటీ ఏజెన్సీ (ఐటీఐఏ) ఒక ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించింది. ఈ ఏడాది ఆగస్టులో నిర్వహించిన డోప్ పరీక్షలో పోలండ్ భామ పాజిటివ్‌గా తేలింది. స్వియాటెక్ తన తప్పును ఒప్పుకోవడంతో ఆమెపై నామమాత్రపు శిక్షగా నెల రోజుల నిషేధాన్ని విధించినట్టు ఐటీఐఏ తెలిపింది.

## ప్రేమ ప్రయాణంలో..



ప్రదీప్ మాచిరాజు హీరోగా నటిస్తున్న చిత్రం 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి'. డుయో నితిన్-భరత్ దర్శకత్వం వహించారు. దీపికా పిల్లి కథానాయిక. మాంక్స్ అండ్ మంకీస్ సంస్థ నిర్మిస్తున్నది. ఈ సినిమాలోని తొలి గీతాన్ని బుధవారం అగ్ర హీరో మహేష్‌బాబు లాంచ్ చేశారు. రథన్ స్వరపరచిన ఈ పాటను ఉదిత్ నారాయణ్ ఆలపించారు. శ్రీధర్ ఆవునూరి సాహిత్యాన్ని అందించారు. 'ప్రేమికుల మదిలోని భావాలను ఆవిష్కరించే అందమైన పాట ఇది. చక్కటి సాహిత్యం కుదిరింది. చాలా విరామం తర్వాత ఉదిత్ నారాయణ్ తెలుగులో పాట పాడటం ప్రధానాకర్షణగా నిలుస్తుంది.





## కలర్‌ఫుల్‌గా గేమ్ ఛేంజర్ సాంగ్..

గ్లోబల్ స్టార్ రాంచరణ్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సినిమా గేమ్‌ఛేంజర్ . స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. బాలీవుడ్ భామ కియారా అద్వానీ, రాజోలు భామ అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. ఈ మూవీని 2025 జనవరి 10న తెలుగు, తమిళం, హిందీ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు. కాగా ప్రమోషన్స్‌లో భాగంగా ఏదో ఒక అప్‌డేట్‌తో అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తోంది టీం. గేమ్‌ఛేంజర్ నుంచి ఇటీవలే విడుదల చేసిన మూడో సాంగ్ నానా హైరానా ప్రోమో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. తాజాగా ఫుల్ లిరికల్ వీడియో సాంగ్‌ను విడుదల చేశారు. రామజోగయ్య శాస్త్రి రాసిన ఈ పాటను ఎస్ థమన్ కంపోజిషన్‌లో కార్తీక్, శ్రేయాఘోషల్ పాడారు. శంకర్ సినిమాలంటే అందమైన లొకేషన్స్, కలర్ ఫుల్ సాంగ్స్ ఉండాల్సిందే.

### నాకు ఆర్మీ అనే ట్యాగ్ ఇచ్చిందే మీరు..

## బన్నీ సంచలన వ్యాఖ్యలు

'పుష్ప-2 ది రూల్' మూవీ ప్రమోషన్స్ యమా జోరుగా సాగుతున్నాయి. భారతదేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులు ఎదురుచూస్తున్న ఈ చిత్రంపై ఓ రేంజ్‌లో అంచనాలు నెలకొని ఉన్నాయి. చెన్నయ్‌లో జరిగిన వైల్డ్ ఫైర్ ఈవెంట్ గ్రాండ్ సక్సెస్‌గా నిలిచింది. ఐకాన్ స్టార్ ఎక్కడికి వెళితే అక్కడ ఆయన అభిమానులు గ్రాండ్ వెల్‌కమ్ చెబుతున్నారు. తాజాగా ఈ చిత్ర మరో గ్రాండ్ ఈవెంట్ కేరళలోని కొచ్చిలో ఎంతో ఘనంగా నిర్వహించారు మేకర్స్. కేరళలో మల్లు అర్జున్‌గా అత్యధిక అభిమానులు ఉన్న తెలుగు హీరోగా పేరున్న అల్లు అర్జున్‌కు అక్కడ అశేష జనాదరణ లభించింది. ఐకాన్ స్టార్ కోసం ఈ వేడుకకు భారీగా జనాలు తరలి రావడం విశేషం. ఇక ఈ కార్యక్రమంలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మాట్లాడుతూ.. థ్యాంక్యూ కేరళ. మీ అడాప్టెడ్ సన్ మల్లు అర్జున్‌కు మీరిచ్చిన ఈ గ్రాండ్ వెలకమ్ మరిచిపోలేను. గత 20 ఏళ్ల నుంచి మీరు నాపై ప్రేమ చూపిస్తున్నారు. ఈ సినిమా నా కెరీర్‌లో చాలా ప్రత్యేకం. ఈ చిత్రంలో మలయాళ గొప్ప నటుడు ఫహాద్ ఫాజిల్‌తో పనిచేయడం ఆనందంగా వుంది. ఈ సినిమాలో ఆయన నటన చూసి మీరంతా గర్వపడతారు.



## న్యూలుక్‌లో అంజలి అందం అదుర్స్



Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020